విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 11 డిసెంబరు 2025 8 పేజీలు

యథావిధిగా ఇండిగో విమాన సర్వీసులు : ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధ వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏర్పోర్ట్ డైరెక్టర్ భూమి నాథన్ మాట్లా డుతూ ఈనెల 5వ తేదీన ఇండిగో విమాన రాకపోకలు నిలిచిపోయాయని, ఆ సమ యంలో ప్రయాణికులు ఎవరు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ ప్రయాణ సౌక ర్యాలను మరియు ఇండిగో సంస్థ కలిపి అందించా యని తెలిపారు. ప్రయా ణికుల సమస్యను పరిష్కరించేం దుకు కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసిం దన్నారు. 24 షెడ్యూల్డ్ విమానాల్లో

2లో

వ్యాపారస్తుల సిండికేట్‌ను అరికట్టాలి

- అన్నం పెట్టే రైతు ప్రాణాలను కాపాడుకుందాం
- రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను నిర్ణయించాలి
- మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి

విశాలాంధ్ర -తిరపతి : వ్యాపారస్తుల సిండికేట్ ను అరికట్టి రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ప్రభుత్వం నిర్ణయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉదయం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మరియు అంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో తిరపతి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అన్నం పెట్టే రైతులని ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందాయని, పేరుకు మాత్రం రైతు ప్రభుత్వం అంటూ రైతులే నడ్డి విడిచే చట్టాలను తీసుకొని వస్తున్నారని వాపోయారు. రైతుల పండించిన పంటలకు ప్రభుత్వ వ్యవసాయ కేంద్రాల ద్వారా మద్దతు ధర కేటాయించి ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం మాటలు చెబుతుంది తప్ప మార్కెట్ యాజమాన్యం,, మిల్లర్స్ అందరూ సిండికేట్ గా తయారై రైతుల వద్దనుండి తక్కువ ధరకు కొని వ్యాపారస్తులు వారి లాభాల కోసం వారి నిర్ణయించిన రేట్లు మాత్రమే మార్కెట్లో అమ్ముతు న్నారని దీనివలన రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ రాష్ట్రంలో వరి పండించే రైతుల వద్దనుండి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తామని, అందుకోసం గోనెసంచులు కూడా అందు బాటులో ఉంచుతామని చెప్పి వారి నిర్ణయించిన రేట్ల కొనకుండా వరి రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, మొక్కజొన్న రైతులు, అరటి రైతులు, ఉల్లి, టమోటా, పత్తి, మిరప తదితర పండించిన పంటలకు గిట్టుబాటు లేక మార్కెట్లో అమ్ముడుపోక రోడ్లపై పోసారని మీడియాలో రైతుల గురించి వస్తే నామ మాత్రమే పరిష్కారం చేసి మళ్లీ రైతులను రోడ్లు పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుఫాను వలన 5,500 కోట్లకు పైగా నష్టం జరిగితే ప్రభుత్వ లెక్కల ప్రకారం 1000 కోట్లు మేర రైతులకు నష్టం జరిగిందని నష్టపోయిన రైతులకు ఒక్క రూపాయి కూడా నష్టపరహారం చెల్లించకుండా రైతులు నడ్డి విడిచారని వాపోయారు. దేశ రైతాంగానికి నష్టం చేసే విధానాల్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నా యని దీంతో రైతు కుటుంబాలు కుందేలు అవుతూ వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కూరుకు పోతుందని అన్నారు. దీనివలన అత్యధికంగా దేశంలో రైతు ఆత్మహత్యలు కొనసాగే పరిస్థితి ఏర్పడుతుందని ఈ నష్టాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని అన్నారు. అన్నం పెట్టే రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని రైతుల పండించిన పంటలకు

2లో

పారదర్శకంగా రెవెన్యూ సేవలు

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ప్రజలకు ఎక్కువగా ఎదురవుతున్న రెవెన్యూ, భూమి సంబంధిత సమస్యలను పారదర్శకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నందు జిల్లాలోని డివిజనల్, మండల స్థాయి రెవెన్యూ అధికారులతో ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులుతో

2లో

వైకుంఠద్వార దర్శన టోకెన్ల స్థానికుల కోటా వాయిదా

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల స్థానికుల కోటాను టీటీడీ వాయిదా వేసింది.డిసెంబరు 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయి. ఈక్రమంలో ఇప్పటికే తొలి మూడు రోజులకు సంబంధించిన టోకెన్లను ఈ-డిప్ ద్వారా కేటాయించిన టీటీడీ మిగిలిన ఏడు రోజుల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణిటికెట్లను కూడా ఆన్లైన్ ద్వారా విడుదల చేసింది. కాగా చివరి మూడురోజుల్లో రోజుకు 5 వేల చొప్పున 15 వేల టోకెన్లు తిరుపతి, తిరుమల స్థానికులకు డిసెంబరు 10వ తేదీన విడుదల చేస్తామని టీటీడీ ప్రకటించింది.అయితే ప్రత్యేక అప్లికేషన్ రూపకల్పనతో కొన్ని ఇబ్బందులు తలెత్తిన క్రమంలో కోటా విడుదలను తాత్కాలికంగా వాయిదా వేశారు. మరోవారం రోజుల్లోగా అప్లికేషన్ ను సిద్ధం చేసి కోటాను విడుదల చేయనున్న టీటీడీ.

వైభవం... ఏడుగంగల జాతర

భక్తజన సంద్రమైన శ్రీకాళహస్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీకాళహస్తి క్షేత్రంలో ఏడుగంగల జాతర బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం భక్తజన సంద్ర మైంది. ఆట, పాటలతో అమ్మవార్లను పురవీధుల్లో ఊరేగించారు. అర్ధరాత్రి తరువాత అమ్మవార్ల నిమజ్జన కార్యక్రమం పూర్తయింది. జాతరలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. సాధార ణంగా ఎక్కడైనా వేసవి కాలంలో గంగ జాతరలు నిర్వహిస్తారు. అయితే ఎక్కడా జరగని విధంగా శ్రీకాళహస్తిలో డిసెంబరు మాసంలో ఏడుగంగల జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఏడుగురు అమ్మవార్లకు ఒకేరోజు జాతర జరపడం ఇక్కడి విశేషం. శ్రీకాళహస్తి పట్టణంలోని ఏడు ప్రాంతాల కు చెందిన గంగమ్మలు ఒకచోటుకు చేరి ఊరేగింపుగా సాగడం... తిరిగి అమ్మవార్లు ఒకచోటుకు చేరి నిమజ్జనం జరగడం వాయులింగేశ్వరుని క్షేత్రంలో ఎంతో సంబరంగా సాగుతుంది. ఈ వేడుకలు ఎన్నో తరాలుగా జరుగుతున్నాయి. ఏడు గంగల జాతరను పురస్కరించుకుని పెండ్లిమండపం, భేరి వారిమ బండపం, పూసలవీధి, సన్నిధివీధి, బ్రాహ్మ ణవీధి, గాంధీవీధి, కొత్తపేట ప్రాంతాల్లో అమ్మ వారిని కొలువు దీర్చారు. జాతర కమిటీ వారు ఒక్కో చోట ఒక్కో ఆకారంలో అమ్మవార్ల ఉత్సవమూ ర్తులను అలంకరించారు. ఈ అలంకరణలు

2లో



డిసెంబర్ నుండి జనవరి నెల వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : టీటీడీ 2025 డిసెంబర్ నెల నుండి 2026 జనవరి నెల వరకు శ్రీవారి ఆలయంలో నిర్వహించు పలు పర్వదినాల నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను ఆయా రోజుల్లో రద్దు చేయడం జరిగింది.డిసెంబర్ 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, వైకుంఠ ఏకాదశి ముందు రోజైన డిసెంబర్ 29వ తేదీ, డిసెంబర్ 30వ తేది నుండి జనవరి 8వ తేది వరకు వైకుంఠ ద్వార దర్శనాలు, జనవరి 25న రథ సప్తమి కారణంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడం జరిగింది.పైన పేర్కొన్న రోజులకు ముందురోజు వీఐపీ దర్శనాలకు సంబంధించిన సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలియజేయడమైనది.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని టీటీడీకి సహకరించాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

ఇండిగో విమాన సర్వీసులు

(మొదటి పేజీ తరువాయి) 18 రద్దు అయ్యాయని, 6 ఆలస్యమయ్యాయని తెలిపారు. ఇదే పరిస్థితి 6 వ తేదీ కూడా పున రావృతమై 24 విమానాల్లో 10 రద్దయాయని పేర్కొన్నారు. ఇతర విమాన సంస్థల రాకపోకలకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా యధావిధిగా జరిగాయని తెలిపారు. డిసెంబర్ 7వ తేదీ నుండి ఇండిగో విమాన రాకపో కలు అన్ని యధావిధిగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అన్ని షెడ్యూల్ విమాన రాకపోకలను పరిశీలించేందుకు నుంచి అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారని ఈ తనిఖీల్లో రాకపో కలు యధావిధిగా కొనసాగుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.

వ్యాపారస్తుల సిండికేట్‌ను అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి) గిట్టుబాటు ధరలను నిర్ణయించి కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. వరి, పత్తి, మొక్కజొన్న, అరటి, ఆక్వా, తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని, భూమిలేని కాలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో రైతులను ఆదుకోకపోతే ప్రజా చైతన్యంతో వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని రైతులే సాగనం పతారని అన్నారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో ఏవో గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ, బి నదియా, వి ఉదయ్ కుమార్, నగర కార్యవర్గ సభ్యులు, ఎన్ శివ, కే వై రాజా, రత్నమ్మ, పద్మనాభ రెడ్డి, జింక నాగరాజు, ఎన్ మంజుల, మహేంద్ర, రామకృష్ణ,కాలయ్య, రామచంద్ర, ప్రవీణ్, అల్లా బాషా, మునీశ్వర్, రామమూర్తి, వెంకటేష్, శ్రీనివాస్, ప్రమీలమ్మ, పురుషోత్తం, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా రెవెన్యూ సేవలు

(మొదటి పేజీ తరువాయి) కలసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిఎం అవాస్ యోజన హౌసింగ్‌కు సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్లు, రీ సర్వే, ల్యాండ్ అలీనేషన్, 22ఏ ప్రైవేట్ ల్యాండ్, ల్యాండ్ రెగ్యులరైజేషన్, అసైన్ మెంట్ మరియు ఇనాం ల్యాండ్స్, ఆర్ఓఆర్, వెబ్ ల్యాండ్ అంశా లపై ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని తెలిపారు. ఈ అర్జీలను డివిజన్, మండల స్థాయిల్లో అధికారులు ఆలస్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ వివాదాలపై కోర్టు కేసులు పెరుగుతున్నందున వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కుల ధృవీకరణ పత్రాలను సమయానికి జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నమ్మకం కల్పించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే తహసీల్దార్లు, సర్వేయర్లపై చర్యలు తప్ప వని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డిఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మ యి, జిల్లా ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కుమార్, జిల్లాలోని తహసీల్దార్లు, సర్వేయర్లు, కలెక్టరేట్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

- ఎస్సై బి. రాఘవేంద్ర

విశాలాంధ్ర -పిచ్చాటూరు : ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని పిచ్చాటూరు ఎస్సై బి రాఘవేంద్ర అన్నారు. పిచ్చాటూరు మండలం కీలపూడి బైపాస్ నందు బుధవారం ద్విచక్ర వాహనదారులు విధిగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, లైసెన్సు మరియు హెల్మెట్ లేకుండా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని దానివల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఏడుగంగల జాతర

(మొదటి పేజీ తరువాయి) భక్తులకు కనువిందు చేశాయి. అమ్మవార్లు కొలువు దీరిన చోట చలువ పందిళ్లు వేశారు. ఈ ప్రాంతాలను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల్లో అమ్మవార్లు దేదీప్యమానమై వెలిగి పోయారు. అంతకుమునుపు అమ్మవార్ల ఉత్సవ మూర్తులు సర్వాలంకార భూషితులై శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా ముత్యాలమ్మగుడివీధిలో ఉన్న ఏడుగంగమ్మల అమ్మవారికి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ అమ్మవార్లకు సంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏడుగురు అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ముసుగు తొలగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అక్కడ నుంచి ఏడుగురు అమ్మవారు ఒకరి వెనుక మరొకరు అనుసరిస్తూ పెండ్లిమండపం వరకు ఊరేగింపు జరిగింది. శ్రీకాళహస్తి వాసులే కాకుండా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు జాతర ఊరేగింపులో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. కొందరు భక్తులు కుంభం నైవేద్యంగా సమర్పించి... వేట పొంగళ్లు అర్పించి అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. పెండ్లిమండపం నుంచి ఎక్కడి అమ్మవారు అక్కడకు ఊరేగింపుగా చేరుకున్నారు. ఉదయం 9గంటల సమయంలో తమ ప్రాంతాల్లో అమ్మవారు కొలువు తీరారు. అక్కడ వందలాది మంధి భక్తులు అమ్మవార్లకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజల అనంతరం రాత్రి మళ్లీ ఏడుగురు అమ్మవారు ముత్యాలమ్మగుడివీధిలోని ఏడుగంగల ఆల యం వద్దకు ఊరేగింపుగా చేరుకు న్నారు. అక్క డ అమ్మ వారి ఉత్సవమూర్తులకు ఒక్కొక్క రికి వరుసగా ప్రత్యేక పూజలతో నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనంతో ఏడుగంగమ్మల జాతర ముగిసింది. కాగా జాతర సందర్భంగా కళాకారులు ప్రద ర్శించిన వివిధ కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. జాతరలో పలువురు ప్రముఖులు పాల్గొని అమ్మవార్లకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర కు భారీ బందోబస్తు శ్రీకాళహస్తిలో ఏడుగంగల జాత రను పురస్కరించు కుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మూడు రోజులు ముందుగానే పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో పోలీసు బలగాలకు బందోబస్తు విధులు కేటాయించారు. అమ్మవార్ల ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచారు. గతంలో గొడవలు చేసిన వారిపై నిఘా ఉంచి ముందుగానే వారికి హెచ్చరికలు చేశారు. భారీ శబ్దాలు చేసే డ్రమ్ములు, డీజే సౌండ్లు నిషేధించారు. ఈ బందోబస్తు ఏర్పాట్లను శ్రీకాళహస్తి డీయస్పీ కె.నరసింహమూర్తి, ఒకటవ పట్టణ సీఐ ప్రకాశ్ కుమార్, రెండవ పట్టణ సీఐ నాగార్జునరెడ్డి, బీఎన్ కండ్రిగ సీఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ట్రాఫిక్ మళ్లింపు శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరను పురస్కరించుకుని పోలీసులు ట్రాఫిక్ మళ్లించారు. మంగళవారం అర్థరాత్రి నుంచి గురువారం ఉదయం 7గంటల వరకు బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించలేదు. ఈ వాహనాలను బైపాస్ గుండా దారి మళ్లించారు. అమ్మవార్లు కొలువుదీరిన వీధుల్లోకి ఆటోలను సైతం నిషేధించారు. శాంతిభద్రతలకు పట్టణ వాసులు కూడా సహకరించారు. పోలీసుల ముందు జాగ్రత్తతో ఏడుగంగమ్మల జాతర ప్రశాంతంగా ముగిసింది.

మానవ హక్కుల దినోత్సవ పోటీల్లో విశ్వం స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థుల కోసం డ్రాయింగ్, ఎలోక్యూషన్, వ్యాసరచన పోటీలు నిర్వహించాయి. మానవ హక్కుల ప్రాముఖ్యత, సమానత్వం, రాజ్యాంగ హక్కులు, పౌరసేవాభావంపై విద్యార్థుల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ పోటీలలో విశ్వం హై స్కూల్, జీవకోన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శిస్తూ అనేక విభాగాల్లో అగ్రస్థానాలు సాధించారు. శ్రియా, మమత, రిక్షిత, జోయ్ జాస్మిన్ మొదటి బహుమతులు, సంజనా, దివ్య తేజ, పద్మిని, హారిక రెండవ బహుమతులు సాధించి పాఠశాల ప్రతిష్టను మరింతగా పెంచారు. విజేతలకు ఎస్‌వి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నారసింహారావు గారు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విశ్వం విద్యాసంస్థల ఛైర్మన్ డా. ఎన్. విశ్వనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ, "విశ్వం సంస్థలు విద్యతో పాటు విలువలను కూడా గౌరవించే సమగ్ర విద్యను అందిస్తాయి. ముఖ్యంగా మా సైనిక్, నవోదయ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ ద్వారా అనేక మంది విద్యార్థులు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. రాష్ట్రంలోనే అత్యుత్తమ సైనిక్ నవోదయ శిక్షణ అందించే సంస్థగా విశ్వం నిలబడింది. ఈ రోజు మానవ హక్కుల దినోత్సవ పోటీల్లో మా విద్యార్థులు సాధించిన విజయాలు మా విద్యాసంస్థల నాణ్యతను మరోసారి నిరూపించాయి. విద్య, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలతో ఎదిగే విద్యార్థులే భవిష్యత్తు దేశాన్ని నడిపిస్తారు. మా విద్యార్థులను ఇలాంటి గొప్ప వేదికలపై మరింత ముందుకు తీసుకెళ్లేందుకు విశ్వం సంస్థలు ఎల్లప్పుడూ కృషి చేస్తాయి" అన్నారు. అకడమిక్ డైరెక్టర్ విశ్వ చందన్ రెడ్డి కూడా విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కోటి సంతకాల పత్రాలలో చిట్టమూరు వైసిపి నేతలు

విశాలాంధ్ర - చిట్టమూరు : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గూడూరు నియోజకవర్గంలో సేకరించిన పరిధిలోని ఆరు మండలాల సంతకాల పత్రాలను బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయనికి ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ మరియు గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మేరీగ మురళీధర్ ఆధ్వర్యంలో పంపడం జరిగింది. అనంతరం చిట్టమూరు వైసీపీ మండల అధ్యక్షులు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేషమైన స్పందన లభించిందన్నారు. ప్రజలు ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా తరలి వచ్చి మరీ కోటి సంతకాల సేకరణలో పాల్గొని వైసీపీ ప్రభుత్వాన్ని తాము మళ్లీ కోరుకుంటోన్న విషయాన్ని తెలియజేశారన్నారు. చిట్టమూరు మండలంలో సంతకాల సేకరణకు సహకరించిన ప్రతి వైసీపీ నాయకుడు, కార్యకర్తకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంతకాల సేకరణ చూస్తుంటే ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమైందని.. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయాలన్న ఆలోచన ఇప్పటికి అయినా ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బివి.రమణయ్య, దువ్వూరు లోకేష్ రెడ్డి, ఆశ శ్రీనివాసులు పేట రాజీవ్రామ్ రెడ్డి, పుట్టయ్య, దీనబంధు తదితరులు పాల్గొన్నారు.

ఎస్బిఐ ద్వారా రైతులకు చేయూత

రైతులు బ్యాంకు లను సద్వినియోగం చేసుకోండి : ఎస్బిఐ చీఫ్ మేనేజర్ దేవ ప్రసాద్

ఎస్బిఐ ద్వారా అన్నీ రకాల రుణాలు అందిస్తాం : బ్రాంచ్ మేనేజర్ అంజద్ అలీ

విశాలాంధ్ర -పిచ్చాటూరు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ రుణాల ద్వారా రైతులకు చేయూతనందిస్తుందని ఎస్బిఐ చీఫ్ మేనేజర్ ఎం.దేవప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో రైతులకు ఎస్బిఐ అందించే రుణాలు పై అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్ మేనేజర్ దేవ ప్రసాద్ మాట్లాడుతూ డ్రిప్, రెయిన్ గన్, స్పింకర్లు, పాల ఉత్పత్తి, డైరీ వంటి రకరకాల రుణాలు తన బ్యాంకు అందిస్తుందన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి లాభదాయకమైన వ్యవసాయం చేయడానికి రైతులకు తమ సంస్థ రుణాలు అందిస్తుందని, వాటికి ప్రభుత్వం నుండి సబ్సిడీ వస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పిచ్చాటూరు బ్రాంచ్ మేనేజర్ బి.అంజద్ అలీ మాట్లాడుతూ రైతులు ఎస్బిఐ ద్వారా వివిధ రుణాలు పొందడానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పూర్తి వివరాలకు స్థానిక ఎస్బిఐ బ్రాంచ్ ను సంప్రదించాలని ఆయన వెల్లడించారు. అలాగే రుణాలు తీసుకునే రైతులు వాటికి ఎస్బిఐ ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకోవడం వల్ల రిస్క్ ఏమైనా జరిగితే పెద్ద మొత్తంలో డబ్బులు పొందవచ్చని, లేకుంటే మీరు కట్టే డబ్బులు ప్రీమియం కాలం పూర్తయిన వెంటనే వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని ఎస్బిఐ లైఫ్ మేనేజర్ ఈ. రాజేష్ కుమార్ వివరించారు. అనంతరం బ్యాంక్ అధికారులు, రైతుల సందేహాలను నివ ృత్తి చేయడం తో పాటు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి.అంజద్ అలీ, ఆర్బిఓ మేనేజర్ ఎం.హరి ప్రసాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

గణితశాస్త్రంలో పిహెచ్‌డి డాక్టరేట్ ను పొందిన ఉదయ్

విశాలాంధ్ర - కుప్పం: ఆళ్వార్ నగరంలోని సన్‌రైస్ యూనివర్సిటీ నుండి గణితశాస్త్ర విభాగంలో వెంకటచలపతి ఉదయ్ డాక్టరేట్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా పొందిన సందర్భంగా ఆయనను మిత్రులు, బంధువులు అభినందించారు. 'అధునాతన గణిత అవగాహన మరియు అంతకు మించి ఇంపల్సివ్ డిఫరెన్షియల్ సమీకరణాల డైనమిక్స్ ను అన్వేషించడం' అనే పరిశోధన ప్రబంధాన్ని డా. గౌతమ్ కుమార్ రాజ్‌పుట్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తిచేసినట్లు వెంకటచలపతి ఉదయ్ తెలిపారు. గణితశాస్త్రంలో కొత్త ఆవిష్కరణలకు దారి తీసే ఈ పరిశోధనను విశ్వవిద్యాలయ పరిశోధన కమిటీ అత్యంత ప్రశంసించింది. ఈ శాస్త్రీయ విజయంపై కుటుంబ సభ్యులు, ఆచార్యులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తు ఉదయ్ ను అభినందించారు. వెంకటచలపతి ఉదయ్ భవిష్యత్తులో కూడ గణితశాస్త్ర పరిశోధనలో విశేష సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాళ్ళబూదుగురును మండలంగా గుర్తించండి

విశాలాంధ్ర - శాంతిపురం: ఎన్నికల వాగ్దానంలో భాగంగా శాంతిపురం మండలం రాళ్ళబుదుగురు గ్రామాన్ని మండలం గా గుర్తించాలని స్థానికులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో గౌరవ ముఖ్య మంత్రివర్యులు చంద్రబాబు నాయుడు మాట ఇచ్చారని, అందువలన రాళ్ళబుదు గురును మండలం గా గుర్తించాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

డాక్యుమెంట్ పోయినది

నేను, పోలూరు గిరిబాబు S/o పోలూరు జ్యోతి నాయుడు R/o ముడి వారి పల్లి (V), కూర్మాయి పోస్టు, పలమనేరు మండలం, చిత్తూరు జిల్లా, A.P. - 517408, దీనితో నేను 2778/2008 నంబర్ గల మదర్ డాక్యుమెంట్ దస్తావేజును పలమనేరు నుండి నా గ్రామానికి ప్రయాణిస్తున్నప్పుడు పోగొట్టుకున్నానని ప్రకటిస్తున్నాను. నా ఆస్తి లావాదేవీ కోసం పేర్కొన్న అసలు పత్రాన్ని ఎవరైనా కనుగొని ఉపయోగించినట్లయితే అది చట్టవిరుద్ధం మరియు చెల్లని లావాదేవీగా పరిగణించాలి. నేను ఇప్పటికే వెరిటాస్ ఫైనాన్స్ పలమనేరు బ్రాంచ్ నుండి నా స్వీయ రుణం తీసుకోవడం జరిగింది. ఎవరైనా దొరికితే దయచేసి ఈరోజు నుండి పైన పేర్కొన్న చిరునామాలో సంప్రదించండి.

సెల్ నెం: 7382927785.

పేద కుటుంబాలకు రాజనేనిట్రస్టు నిత్యావసర ఫలసరుకుల పంపిణీ

విశాలాంధ్ర -చిల్లకూరు: దిత్వాతుఫాను నేపధ్యంలో తిప్పగుంటపాళెం గ్రామానికి ఉప్పుటేరు పొంగడంతో రాకపోకలు నిలిచిపోవడం తెలిసిన విషయమే. అనంతరం పేదప్రజలకు సహాయం చేసేందుకు నిర్ణయం తీసుకున్న రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు, చేడిమాల గ్రామవాసి, రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులునాయుడు తమ సోదరుడు రాజనేని రామయ్య నాయుడు ద్వారా, మాజీ పిపిఎస్ ఛైర్మన్ ఎల్లంటి ప్రభాకరరెడ్డి, నాయకులు పగడాల శ్రీనివాసులురెడ్డి మరియు కొత్తపల్లి సురేంద్రరెడ్డి చేతుల మీదుగా 65 కుటుంబాలకు నిత్యావసర ఫలసరకులతోపాటు తాజా కూరగాయలను అందచేయడం జరిగింది. తెలుగుదేశం సీనియర్ నాయకుడు ఉఛ్చారు వెంకటేశ్వర్లరెడ్డి మాట్లాడుతూ రాజనేని కుటుంభం పేదలకు చిరుసాయం చేయడం యెంతో హర్షనీయం అని ప్రకటించారు. ట్రస్టు సభ్యులు బాబు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 800 రూపాయలు విలువ కలిగిన వస్తువులు అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు దాతలను అభినందించారు.

యంయల్‌ఏ కార్యక్రమం ఖరారు

విశాలాంధ్ర-చిల్లకూరు: స్థానిక యంపిడివో కార్యాలయంలో శుక్రవారం స్థానిక శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజా వినతులు స్వీకరణ మరియు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం నిర్వహించడం జరుగుతుందని యంపిడివో యం. గోపి, బుధవారం, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాశం యంయల్‌ఏ, పేదల సమస్యలు పరిష్కారం ఏకైక లక్ష్యం ఏర్పాటు చేసారని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆధార్ నమోదు, మార్పులు, తప్పులు తదితర సంభందించిన సమస్యలు కూడా సరిచేసుకోవచ్చునని సూచించారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, యంపిటిసి సభ్యులు, మండలపరిధిలోని అన్ని సచివాలయాలలో పనిచేసే సిబ్బంది పాల్గొనాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు కార్యక్రమం విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

విశాలాంధ్ర - పుంగనూరు: మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను అడుక్కోవడం లక్ష్యంగా కోటి సంతకాల సేకరణకు పిలువుని వ్వడం జరిగిందని మాజీ మంత్రివర్యులు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొనడం జరిగింది ఆయన బుధవారం రోజున వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నాయకులు కార్యకర్తలు చేపట్టిన కోటి సంతకాల సేకరణ పూర్తి కావడంతో వాటిని అన్నిటిని జిల్లా కేంద్రమునకు పంపించడం జరుగుతుందని ఈనెల 15, 17 తేదీల్లో రాష్ట్ర కార్యాలయానికి జిల్లా కేంద్రాల్లో ఉన్నటువంటి అన్ని కోటి సంతకాలను తీసుకుని వెళ్లి వాటిని వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన గవర్నర్ను కలిసి కోటి సంతకాలను అందజేసి రాష్ట్రంలో ఉన్న 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నిర్వహించాలని కోరడం జరుగుతుందన్నారు విశాఖ జిల్లాలో 50 పైసలకు భూములు ప్రైవేట్ వ్యక్తులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి కుమారుడు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ అమ్ముకుని సొమ్ము చేసుకోవడం జరుగుతున్నదన్నారు అదేవిధంగా ఈ మెడికల్ కళాశాల స్థలాలను కూడా అమ్ముకొని సొమ్ము చేసుకోవడం కోసం ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష మాజీ చైర్మన్ ఫక్రుద్దీన్ షరీఫ్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాజీ ఎంపీ రెడ్డప్ప కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపే వరకు ఉద్యమం

విశాలాంధ్ర - వెంకటగిరి: చంద్రబాబు సర్కారు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, కక్షపూరిత వైఖరి, ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజా ఉద్యమం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా సేకరించిన సంతకాల ప్రజలను బుధవారం వెంకటగిరిలో నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు వైఎస్ఆర్‌పి కార్యాలయం పంపే కార్యక్రమం నిర్వహించారు. సంతకాల కోసం వెళితే కూటమి వ్యతిరేకత తేటతెల్లం అయ్యింది. కోటి సంతకాల కార్యక్రమాలతో కూటమి సర్కార్ పతనానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యేలా ఈ కార్యక్రమంతో తొలి అడుగు పడింది.

భయంభయం... బంగారుపాళ్యం పట్టణంలో పెరిగిన వీధి కుక్కల బెడద

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: బంగారుపాళ్యం పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తోంది. కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ పట్టణ ప్రజలను, ముఖ్యంగా చిన్నారులను, వృద్ధులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. రాత్రి వేళల్లోనే కాక, పగటిపూట కూడా ఇవి స్వైరవిహారం చేస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రాష్ట్రంలో 'రెడ్ బుక్' రాజ్యాంగమే నడుస్తోంది

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు: వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలవడం లేదని, నారా లోకేష్ రాసిన 'రెడ్ బుక్' రాజ్యాంగం రాజ్యమేలు తోందని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంటలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విద్యార్థి విభాగం నాయకులు మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు చైతన్యను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. విద్యార్థుల ఫీజులు చెల్లించాలని అడిగితే పోలీసులతో పిడిగు ద్దులు గుద్దిస్తూ, అక్రమ అరెస్టులు చేయిస్తూ చంద్రబాబు ఫాసిస్ట్ పాలన సాగిస్తు న్నారని విమర్శించారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, పెండిం గ్‌లో ఉన్న రూ.7,800 కోట్ల ఫీజు రీయిం బర్స్‌మెంట్, స్కాలర్‌షి ప్పులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వానికి తగిన గుణ పాఠం తప్పదని హెచ్చరించారు. చంద్రగిరి నియోజ కవర్గం వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి మాట్లాడు తూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా ఫీజు బకాయిలు చెల్లించకపోవడం దారుణ మన్నారు. ప్రభుత్వం దాదాపు రూ.2.50 లక్షల కోట్లు అప్పు చేసిందని, అందులో విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.7,800 కోట్లు చెల్లించలేరా అని ప్రశ్నించారు. ఫీజులు అడిగిన విద్యార్థి నేతలను స్టేషన్ బెయిల్ ఇచ్చే కేసుల్లోనూ జైలుకు పంపడం కూటమి ప్రభుత్వ నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. వైయస్ జగన్ హయాంలో రూ.4,200 కోట్లు బకాయిలు పెట్టారని లోకేష్ చేస్తున్న ప్రచారం ముమ్మా టికీ అబద్ధమని కొట్టిపారేశారు.ఎంత అణిచి వేయాలని చూస్తే అంత రెట్టింపు ఉత్సా హంతో పోరాడుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్సిటీ వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, వివిధ మండలాల అధ్యక్షులు వినో ద్ కుమార్, యశ్వంత్ రెడ్డి, శేష రెడ్డి, విద్యార్థి నాయకులుమునితదితరులుపాల్గొన్నారు.

నారాసుహాసిని పార్థివదేహానికి ఎమ్మెల్యే నివాళులు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం నారావారి పల్లె గ్రామానికి చెందిన నారా సుహాసిని అనారోగ్యంతో మృతి చెందింది.చంద్రగిరి మండలం నారావారిపల్లి గ్రామానికి చెందిన నారా ప్రశాంత్ తల్లి నారా సుహాసిని మృతి చెందిన విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని వారితో కలిసి ఆమె పార్థివదేహానికి పూలమాల లువేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల ను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలోకూటమిప్రభుత్వంనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వామిత్వ సర్వే

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని నీర్పా కోట గ్రామంలో బుధవారం స్వామిత్వ సర్వే పంచా యతీ కార్యదర్శి ఇందిరమ్మ నిర్వహించారు. సచివాలయం సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనూష గ్రామంలోనిప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కు కల్పించడమే లక్ష్యంగా స్వామిత్వ సర్వ చేపట్టింది.ప్రభుత్వం అన్ని గ్రామాల్లో ఉన్న ఆస్తులకు యాజ మాన్య హక్కులు కల్పించి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం స్వామిత్వ సర్వేను దేశవ్యా ప్తంగా చేపట్టింది. అందులో భాగంగా గ్రామ కంఠాల్లో ఉన్న ఇళ్ళు, దుకాణాలు, స్థలాలకు యాజమాన్య హక్కులు కల్పించేం దుకు గ్రామాల సర్వే మరియు మెరుగైన సాంకేతికతతో మ్యాపిం గ్" అని అర్థం, ఇది భారత ప్రభుత్వం యొక్క కేంద్ర రంగ పథకం, గ్రామీణ ప్రాంతాల్లోని నివాస ఆస్తులకు చట్టపరమైన యాజ మాన్యాన్ని అందించడం దీని లక్ష్యం, టెక్నాలజీని ఉపయో గించి భూమిని సర్వే చేసి, ఆస్తి కార్డులు జారీ చేస్తారు. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ దీనిని అమలు చేస్తుంది.

కౌశల్ ప్రతిభాన్వేషణ క్విజ్ పోటీల్లో

జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థి వరుణ్ రెడ్డి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : కౌసల్ ప్రతిభాన్వేషణ జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో తిరుపతి జిల్లా వరదయ్యపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థి వరుణ్ రెడ్డి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు.వారం క్రితం 2025 కౌశల్ ప్రతిభాన్వేషణ పోటీలో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ నేప థ్యంలో వరదయ్యపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న వరుణ్‌రెడ్డి క్విజ్ పోటీ విభాగంలో జిల్లా స్థాయిలో మొదటిస్థానాన్ని సాధించారు.ఈ క్రమ ంలో తిరుపతిలో మంగళ వారం నాడు జరిగినఒక కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి కుమార్ చేతుల మీదుగా విద్యార్థి వరుణ్ రెడ్డి ప్రశంసా పత్రా న్నిఅందుకున్నారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థి వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా బుధవారం వరద య్యపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం రమణయ్య ఆధ్వర్యం లో పలువురు ఉపాధ్యాయులు అభినందించారు .ఈ పోటీల్లో గైడ్ మాస్టర్గా సుబ్బరామయ్య వ్యవహరిం చారు.కాగా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థి వరుణ్ రెడ్డి ఈనెల 27వ తేదీన తిరుపతి సంస్కృత విశ్వవిద్యాలయంలో జరగనున్న రాష్ట్రస్థాయి కౌసల్ ప్రతిభాన్వేషణ పోటీల్లో కూడా పాల్గొంటారని ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు వల్లిపట్టు నాగరాజు చెప్పారు.

జనసేన ప్రధాన కార్యదర్శిని కలిసిన పుంగనూరు నేతలు

విశాలాంధ్ర -పుంగనూరు: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి నీ మంగళగిరి జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం నందు పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకులు కోలా సోమశేఖర్ నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్న రాయల్ సింగిల్ విండో చైర్మన్ పగడాల రమణ రొంపిచర్ల ఎం సి డైరెక్టర్ శివా రాయల్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది నియోజకవర్గంలో జరగబోవు కార్యక్రమాలపై సుదీర్ఘంగా ఆయనతో మీరు చర్చించడం జరిగింది స్థానిక ఎన్నికల మరియు నియోజకవర్గ కమిటీల పై చర్చించి త్వరలో కోలాసోమ్ శేఖర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఈ సభకు మీరు రావాలని ఆయనను ఆహ్వానించడం జరిగింది.

ప్రజలందరినీ చల్లగా దీవించు తల్లి, గంగమ్మ

- మొక్కుకున్న పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం ఐతేపల్లి గ్రామంలో ఘనంగా గంగమ్మ జాతర జరుగింది. జాతరకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజలందరిని చల్లగా దీవించు తల్లీ అంటూ గంగమ్మ తల్లిని మొక్కుకున్నట్లు తెలిపారు. స్థానికుడు ప్రముఖ వ్యాపారవేత్త ఏవి రమణమూర్తి ఆధ్వర్యంలో పులివర్తి నాని గంగమ్మకు సారె సమర్పిం చారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేని ఏవి రమణమూర్తి, ఆయన సతీమణి జడ్ పి టి సి మాజీ సభ్యురాలు సరిత, గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు డుశ్శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాని, ఏవి రమణమూర్తి, సరిత, ఎంపిటిసి సభ్యులు ఏసి శేఖర్ లతో కలిసి మేళతాళాలు బ్యాండ్ బజాల మధ్య అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారి దర్శనం అనంతరం, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. గ్రామస్తులం దరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని గంగమ్మ తల్లిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఏవి రమణ మూర్తి ఏర్పాటుచేసిన విందు భోజనం కార్యక్ర మంలో నాయకు లు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ మండల అధ్యక్షులు బాలకృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి వీరపల్లి హేమంబరధరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాష, నరసింగాపురం సింగిల్ విండో అధ్యక్షులు రాజులు గారి వినోద్ రెడ్డి, జెడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, బాపన పట్టు అమ్ము లు, ముడిపల్లి సురేష్ రెడ్డి, శ్రీధర్ నాయుడు, ఉగ్రాణం గురునాథరెడ్డి, లతీఫ్, శంకర్ రెడ్డి, జయచంద్రా రెడ్డి, వెంకటముని, విశ్వనాధం గ్రామపెద్దలు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువుల ఒత్తిడి భరించలేకనే మహీధర్‌రెడ్డి ఆత్మహత్యాయత్నం..!

- నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం సమాధానం చెప్పాలి

- వైయస్ ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి..

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : చదువుల ఒత్తిడిని భరించలేకనే మహీధర్‌రెడ్డి అనే యువకుడు ఆత్మహత్యాయత్నంకు పాల్పడితే ఆ విషయం పక్కదారి పట్టించి అర్ధరాత్రి ఆ పిల్లాడు అన్నం కోసం దొంగ దారిలో బయటకు వెళ్లే ప్రయత్నం చేసి కింద పడినట్లు కళాశాల సిబ్బంది చెబుతున్నారు.. అంటే అర్ధరాత్రి వరకు అన్నం పెట్టలేదా ? ఒక వేళ మీరు అన్నం పెట్టినా అది బాగోలేక బయట తినడానికి వెళ్లారా ? అది కూడా నాలుగవ అంతస్తు నుంచి కిందకు ఎలా దిగుతారు ? మళ్లీ ఎలా ఎక్కుతారు ? రెండు చేతులు కూడా సక్రమంగా పట్టని కిటికీ నుంచి కొందకు దూకారని చెబితే ఎవ్వరు నమ్ముతారన్న ఆలోచన కూడా కాలేజీ సిబ్బంది కళ్లబొల్లి మాటలు చెబుతున్నారంటే వీరిని ఏమనాలి..? నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. చంద్రగిరి మండలం అగరాల వద్దనున్న నారాయణ విద్యాసంస్థలో అన్నమయ్యజిల్లా కలికిరికి చెందిన మహీధర్‌రెడ్డి అనే యువకుడు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతు వున్నాడు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఆ యువకుడు రక్తపు గాయాలతో పడుండగా కాలేజీ సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. ఏం జరిగిందని ఆరా తీయగా అతను కిటికీలో నుంచి బయటకు వచ్చి పైపుల ద్వారా కిందకు దిగే ప్రయత్నంలో కిందపడి దెబ్బలు తగిలినట్టు బుకాయిస్తున్నారన్నారు. నిజంగా పైపుల ద్వారా కిందకు దిగాలని అనుకుంటే చేయి జారితే చచ్చిపోతామని ఆ పిల్లాడికి తెలియదా..? ప్రాణాలకు తెగించి అన్నం కోసం బయటకు వెళతరా ? కాలేజీ సిబ్బంది చెబుతున్న మాటలు చూస్తుంటే అనుమానంగా వుందని, ఆ పిల్లాడిపై చదువుల ఒత్తిడి తేవడం వల్లనే తట్టుకోలేక ఆత్మహత్యప్రయత్నం చేసినట్టుగా తెలుస్తోందన్నారు. నిజాలు బయటకు రావాలంటే పోలీసులు నిశ్పక్షపాతంగా విచారణ జరపాలని, నారాయణ విద్యాసంస్థల యజమాని రాష్ట్ర మంత్రి కావడం వల్ల పోలీసులు ఆ కేసును అణగదొక్కుతారు తప్ప లోతుగా విచారణ చేపట్టరని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు వినోద్, ఎస్వీయూ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఆర్సీపురం అధ్యక్షులు యశ్వంత్‌రెడ్డి, వైవీపాలెం అధ్యక్షులు శేషారెడ్డి, ఎన్ఎల్ఎస్ఏ విద్యార్థి నేత సుందర్, బీఎస్ఎస్ విద్యార్థి సంఘం నేత విక్రమ్ యాదవ్, బీసీ స్టూడెంట్ యూనియన్ నాయకులు తిరుమలేశులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపట్టులో ఎన్ఎస్ఎస్ వైద్య శిబిరం

- బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టు గ్రామంలో శ్రీప ద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపు,బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సద స్సును బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వసంతా బాయి,శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐ.వి. లలిత కుమారి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యంపై శ్రద్ధ వహించడంతో పాటు, ఆడపిల్లల బంగారు భవిష్యత్తు కోసం బాల్య వివాహాలను అరికట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు.డాక్టర్ భారతి, డాక్టర్ చంద్రశేఖర్ సేవా కార్యక్ర మాల ప్రాముఖ్యతను విద్యార్థులకు, గ్రామస్తులకు తెలియజేశారు.ఈ మెడికల్ క్యాంపులో గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు, గైనకాలజీ, దంత వైద్యం,సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వ హించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సింగల్ విండో చైర్మన్ మధు శేఖర్, తిరుపతి ఏఎంసీ వైస్ చైర్మన్ ముని కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఆర్.భారతి, చంద్రగిరి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ, ఏసీడీపీఓ, సూపర్ వైజర్లు,అంగన్వాడీ టీచర్లు సమన్వయంచేయగా, ఎన్ఎస్ఎస్‌వాలంటీర్లు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చాటింపుతో వేషాలు మొదలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం గ్రామ దేవత అయిన బంగారమ్మ జాతర ఈనెల 16,17వ తేదీన గంగమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్ తెలియజేశారు. దీంతో గంగమ్మ జాతర చాటింపు జరగడంతో తూర్పు వీధికి చెందిన యువత పెద్దలు విచిత్ర వేషధారణలో వేషాలు నిర్వహించి బంగారం ఆలయం ముందు మొక్కలు తీర్చుకున్నారు. ఈ వేషధారణ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం రాజు, లక్ష్మయ్య, రామ్మూర్తి, రత్న, రాజేష్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రితో మాట్లాడే సువర్ణ అవకాశంను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - కార్వేటినగరం :పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేరుగా మాట్లాడే ప్రతిష్టాత్మక కార్యక్రమం పరీక్ష పే చర్చ 20 26 లో పాల్గొనేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నోడల్ అధికారి డీకే దామోదర్ రావు తెలిపారు. బుధవారం కార్వేటినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష పే చర్చ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కోటేశ్వరరావు, ఇంచార్జ్ హెచ్ఎం ఉమాశంకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

: వీధి వ్యాపారుల సంఘం జిల్లా కార్యదర్శి శివకుమార్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : జిల్లాలో వీధి వ్యాపారుల రక్షణ ప్రభుత్వ బాధ్యతని వీధి వ్యాపారాల సంఘం జిల్లా కార్యదర్శి శివకుమార్ అన్నారు. సోమవారం 15/12/2025న తిరుపతిలో జరగ నున్న వీధి వ్యాపారుల సంఘం జిల్లా సదస్సును ఉద్దేశించి సూళ్లూరుపేటలో వీధి వ్యాపారులతో కలసి సదస్సు కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో ఉన్న వేలాదిమంది వీధి వ్యాపారులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని వీధి వ్యాపారుల చట్టం 2014 అనుసరించి వారికి అందవలసిన హక్కులను కూడా పొందలేకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడా కూడా టౌన్ వెండింగ్ కమిటీలు లేకుండా వీధి వ్యాపారుల రక్షణ కుంటుపడుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో వీధి వ్యాపారులకు వారికున్న చట్టం అవకాశాల మీద సదస్సు నిర్వహించడం జరుగుతోందని వీధి వ్యాపారులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన జిల్లాలో వేలాది మంది వీధి విక్రయదారులు రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్లపై ప్రధాన కూడళ్ళలో ప్రజలకు రోజువారి సమాజానికి అవసరమైనవి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరందరి హక్కులు రక్షణ మరియు వీధి వ్యాపారుల చట్టం ద్వారా అందించే సౌకర్యాలు, బాధ్యతల నిబంధనలపై తిరుపతి జిల్లాలోని 6 మున్సిపాలిటీలు పుత్తూరు, శ్రీకాళహస్తి, వెంకటగిరి, నాయుడుపేట, గూడూరు, సూళ్లూరుపేటమరియు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వీధి విక్రయదారుల చట్టం పై అవగాహన సదస్సును 15.12.2025 సోమవారం ఉ. 10.00 గంలకు, తిరుపతి బైరాగిపట్టెడ, గంధమనేని శివయ్య కృష్ణా రెడ్డి భవన్ నందు నిర్వహించబడుతుందని, ఈ సదస్సుకు జిల్లాలోని వీధి వ్యాపారులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్రబాబు, వీధి వ్యాపారి సంఘం నాయకుడు మణి,లక్ష్మి,శ్రీనివాసులు,బాలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించుకుందాం: ఏపిఎం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోనీ వెలుగు సమైక్య కార్యాలయం నందు ఆదర్శ గ్రామాలు ఏర్పాటు పై జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏపియం మునెయ్య రెండోవ రోజు శిక్షణను సమీక్షించారు. పొదుపు సభ్యులును మూడు గ్రూపులుగా ఏర్పాటు చేశారు. కుల మత ప్రాంత విభేదాలు లేకుండా ఒక్క త్రాటిపై నిలబడవచ్చునని తెలియ జేశారు, పొదుపు సంఘాలు లలో సమస్యలు వస్తె వాటిని ఎలా అధికమించాలి అనేది చిక్కుముడి ఆట ద్వారా ప్రదర్శించారు. అనంతరం ఆదర్శ గ్రామం తయారు కావాలంటే వారికి ఆ గ్రామంలో అందుబాటులో ఉన్న వనరులు, అవసరాలు వాటి ప్రాధాన్యత వారి తో చర్చించి చార్ట్ లు ద్వారా ప్రదర్శించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో సీసీ లు వెంకటరత్నం, వీరజిన్న, జీవ, అకౌంటెంట్ లు హిమగి రిజ, శిరీష మరియు మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

- వైకాపా ఇంచార్జ్ కృపా లక్ష్మి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : పేద విద్యార్థుల వైద్య విద్య కోసం కోటి సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందని నియోజకవర్గ ఇన్చార్జి క ృపా లక్ష్మి తెలిపారు. ఈ సంతకాల సేకరణకు సహకరించిన ప్రతి ఒక్క నాయకుడికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సంతకాల సేకరణను దిగ్విజయంగా నిర్వహించినందుకు వైకాపా కుటుంబ సభ్యులతో కలిసి మండల కేంద్రంలోని అంబేద్కర్, వైయస్సార్ విగ్రహాలకు పూలమాలవేసి ర్యాలీ నిర్వహించారు. మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జగనన్న చేస్తున్న ప్రయత్నానికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి ప్రతి ఒక్కరు పార్టీకి నష్టం వాటిల్లకుండా కాపాడాలని కోరారు. జీడి నెల్లూరు పరిశీలకులు వ ృథ్వీరాజ్ మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ 1.5 ఐదు శాతం అధికంగా చేసిన క ృపా లక్ష్మిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన వైకాపా పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలుద్దాం కలుద్దాం నెల్లూరు జిల్లాలో కలుద్దాం

విశాలాంధ్ర - చిట్టమూరు : గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని బుధ వారం కొత్తగుంట లోని టిఎంఆర్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో గూడూరుని విడగొట్టొద్దు నెల్లూరులోనే ఉంచండి అంటూ, కలుద్దాం కలుద్దాం నెల్లూరులోనే కలుద్దాం,తిరుపతి వద్దు నెల్లూరే ముద్దు,విడగొట్టొద్దు విడగొట్టొద్దు గూడూరుని విడగొ ట్టొద్దు,అంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ కొత్త సెంటర్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ నెల్లూరుతో చిన్నప్ప టినుంచి అనుబంధం ఉన్నందున మరియు ప్రతిదానికి ఈ ప్రాంత వాసులకు నెల్లూరు అనుకూలమైనందున గూడూరును విడగొటి అందరికీ అసౌకర్యం కలిగించడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్ స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - గంగవరం : మండల కేంద్ర అంబేద్కర్ భవనం స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని దళిత నాయకులు తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు డి.వి. మునిరత్నం, ఆర్. రెడ్డప్ప, ఈశ్వర్, రవి కుమార్, రెడ్డి ప్రసాద్, మహేష్, వేళాయుధం ,మోహన్ బాబు, డేవిడ్, మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం దళిత నాయకుల విజ్ఞప్తి మేరకు ఎంపీడీవో కార్యాలయం ముందు సుమారు 10 సెంట్లు స్థలాన్ని కేటాయించి అందులో పక్కా భవనం కోసం నిధులు మంజూరు చేశారన్నారు. అప్పటినుంచి అంబేద్కర్ జయంతి వర్ధంతిలు నిర్వహించుకునే వారమని తెలిపారు. ఖాళీగా ఉన్న స్థలంపై కన్నేసిన శ్రీలంక కాలనీవాసులు గుడి పేరుతో అంబేద్కర్ భావన స్థలాన్ని ఆక్రమించారని పేర్కొన్నారు. స్థల ఆక్రమణ పై పలుమార్లు వారిని అడిగిన వినిపించుకోలేదని కాదని ప్రశ్నిస్తే దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. శరణార్థులకు ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి ఎన్నో ఏళ్ల నుండి ప్రభుత్వాలు, జిల్లా కలెక్టర్లు సైతం జీవో లేదని ముక్తకంఠముతో తేల్చి చెప్పినా గత ప్రభుత్వంలో చట్టాలను ఉల్లంఘిస్తూ దొడ్డిదారుల్లో శరణార్థులకు ఏ ప్రాతిపదిక పైన ఎస్సీ ధ్రువీకరణ పత్రం ఇచ్చారని నిలదీశారు. ధ్రువీకరణ మంజూరు చేసిన అధికారి ఏ మండలంలో విధులు నిర్వహిస్తున్నా, లేక పదవి విరమణ చేసినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు ఓబుల్ రాజు, ప్రహ్లాద, కవీశ్వర్, శివాడి గోవిందు, కత్తిశీను మాట్లాడుతూ అంబేద్కర్ భావన స్థలాన్ని కాపాడవలసిన బాధ్యత అధికారులుదేనని అలాంటివారు బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు . అదేవిధంగా మదనపల్లి రోడ్డు నందు ప్రభుత్వ డ్రైనేజీలను సైతం పంచాయతీ అనుమతులు లేకుండా ఆక్రమించుకొని వ్యాపారం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి అంబేద్కర్ భవన స్థలాన్ని ఆక్రమణదారుల నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ కు, ఆర్డీవో కు మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో 100 మంది దళిత నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి దిక్సూచిగా కూరపాటి శంకర్ రెడ్డి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : కువ్వాకొలి పంచాయితీ భవణ నిర్మాణానికి భూమిపూజతిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి, ఈ ప్రాంత అభివృద్ధి దిశగా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డితనదైపంథాలో దూసుకెళ్తున్నారు. నీయోజకవర్గ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తున్న శంకర్ రెడ్డి కి పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో అనతికాలంలోనే మంచి గుర్తింపు ఆదరణ లభించదని చెప్పవచ్చు.బుధవారం వరదయ్యపాళెం మండలంలోని కువ్వాకొల్లి గ్రామంలో పంచాయితీ భవణ నిర్మాణానికి నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి శంకర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించిన మేరకు నియోజకవర్గ అభివృద్ధికి రాజీ లేకుండా కృషి చేస్తామని పెర్కొన్నారు. ముఖ్యంగా బడుగుబలహీనవర్గాల అభ్యున్నతికి,అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.కార్యక్రమంలో వరదయ్యపాలెం మండలం టిడిపిపార్టీనాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ ఎంపీడీవో నరేంద్ర పాడల్

విశాలాంధ్ర-పెద్దపంజాణి: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా ట్రైనీ కలెక్టర్ చిత్తపులి నరేంద్ర పాడల్ ను ఇండిపెండెంట్ ఎంపీడీవో గా బుధవారం విధులలో చేరారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీఓలు శారదా దేవి, జాకీర్ హుస్సేన్ సిబ్బంది ట్రైనీ కలెక్టర్‌ని సన్మానించి స్వాగతం పలికినారు. అనంతరం ఆయన పంచాయితీ కార్యదర్శులతో మరియు మండల స్థాయి అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల, సంక్షేమ పథకాలు అమలు పై మరియు మండలంలోని సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

విశాలాంధ్ర-చిట్టమూరు: చిట్టమూరు మండలం మల్లాం అరుంధతి అంగన్వాడి కేంద్రంలో కోట ఐసిడిఎస్ అధికారిణి ముని కుమారి మరియు సూపర్వైజర్ కవిత ఆదేశాల మేరకు కిశోర బాలికలకు మరియు తల్లులకు బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు చేస్తే కలిగే అనర్థాలు బాల్య వివాహాలు తల్లి బిడ్డ ఆరోగ్యానికి మంచిదికాదని,18 సంవత్సరాల ముందు కంటే గర్భం దాలిస్తే గర్భస్రావం రక్త స్రావం,రక్త హీనత, నెలలు నిండక ముందే కాన్పు జరగడం వల్ల తల్లికి ఆరోగ్య సమస్యలు వస్తాయని,చిన్న వయసులో తల్లికి ఐన వారికి పుట్టే పిల్లలు బరువు తక్కువగా ఉండడం వల్ల,సంరక్షణ పట్ల అవగాహన లేకపోవడం జరుగుతుందన్నారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. గ్రామంలో ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లయితే 1098 కు ఫిర్యాదు చేయాలని అంగన్వాడీ కార్యకర్త మస్తానమ్మ వివరించారు.

గూడూరును నెల్లూరులో కలపాలి

విశాలాంధ్ర-కోట: గూడూరు ను నెల్లూరులో కలపాలి లేకుంటే గూడూరును జిల్లాగా ఏర్పాటు చేయాలని ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యానగర్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద బిజెపి, టిడిపి, పింఛన్ల సంఘం, బీసీ నాయకుల మద్దతుతో శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరును తిరుపతి జిల్లాలో కలపడం వల్ల ప్రజలు నాయకులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని నెల్లూరు జిల్లాతో గూడూరుకు ఎంతో అనుబంధం ఉందని గూడూరును తిరుపతి జిల్లాలో కలపడం వల్ల ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గూడూరు నెల్లూరులో కలపాలి లేదా ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని వారు కోరారు. బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ సారంగం రమేష్ బాబు, ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు. లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం. విజయ లక్ష్మి,పెన్షనర్ల సంఘం నాయకులు, విశ్రాంత ఉపాధ్యా యుడు ఆవుల సుబ్బయ్య, గూడూరు డివిజన్ బీసీ సంఘం అధ్యక్షులు బాబురావు, టిడిపి నాయకులు ధనయ్య పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-శాంతిపురం: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబాలు బాగుపడతాయని, మహిళా అభ్యున్నతికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారని, శాంతిపురం మండలంలో ఆదాయ అవకాశాలు మహిళల కోసం అనేకం కల్పిస్తున్నారని, ప్రతి ఇంటికి ఓ మహిళ పారిశ్రామికవేత్తను తయారు చేయాలని, మహిళలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

గోశాలను సందర్శించిన రాధా మనోహర్ దాస్

విశాలాంధ్ర-బంగారుపాలెం: చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం, మొగిలిలో వెలసిన శివపార్వతుల గోశాలను మంగళవారం తిరుపతి భగవద్గీత ఉపన్యాసకులు రాధా మనోహర్ దాస్ సందర్శించారు. అఖిలభారత తెలుగు పురోహిత సేవా అధ్యక్షులు, పురోహితులు పొణ్యం శ్రీనివాస శర్మ ఆయనను గోశాల వద్దకు ఆహ్వానించారు. ముఖ్య అంశాలు సంతోషాన్నిచ్చిన వాతావరణం: మొగిలి దేవరకొండకు రావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, గత ఏడు నెలల క్రితం కూడా ఇక్కడకు వచ్చానని రాధా మనోహర్ దాస్ తెలిపారు. ఇక్కడి ఆహ్లాదకరమైన వాతావరణం తనకు ఉత్సాహాన్ని కలగజేసిందని అన్నారు.గోశాల సందర్శన: ఆయన గోశాలను సందర్శించి అక్కడ పశువులతో కాసేపు గడిపారు. ఉపదేశం: ఈ సందర్భంగా ఆయన దేశంలోని హిందూ ప్రజలందరూ భగవద్గీత మరియు రామాయణం చదివి మంచి మార్గంలో నడవాలని ఉపదేశించారు.?భక్తి కార్యక్రమాలు: భక్తులతో కలిసి కాసేపు 'హరే రామ హరే కృష్ణ' అంటూ గోవిందా నామ స్మరణతో సంకీర్తనలు పాడించారు. మొగిలి వారి పల్లెకు చెందిన భజన బృందం పాల్గొని భక్తులకు కనువిప్పుగా పాటలు పాడి, కోలాట భజనలు వేశారు.విందు కార్యక్రమం: అనంతరం శ్రీనివాస శర్మ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొని ఆతిథ్యాన్ని స్వీకరించి, అందరితో ఉల్లాసంగా గడిపారు. భక్తులకు పార్వతీ కొండ ఆలయ అభివృద్ధి కమిటీ తరపున నాగరాజు భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.శ్రీనివాస శర్మ వ్యాఖ్యలు: మొగిలిలో వెలసిన శివపార్వతుల గోశాలకు రావడం చాలా సంతోషకరంగా ఉందని శ్రీనివాస శర్మ తెలిపారు.ముగింపు: భక్తులు ప్రతి ఒక్కరూ లోకజ్ఞానాన్ని తెలుసుకొని భక్తి మార్గంలో నడవాలని తిరుపతి భగవద్గీత ఉపన్యాసకులు రాధా మనోహర్ దాస్ కోరారు.

విద్యార్థులు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లోను ముందంజలో ఉండాలి

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం ప్రభుత్వ వైసీ జేమ్స్ ఎన్ రూరల్ పాలిటెక్నిక్ కళాశాల లో బుధవారం ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పికెఎం ఉడా చైర్మన్ డా.సురేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్, రెస్కో చైర్మన్ ప్రతాప్, మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ దాయు విద్యార్థులతో కలిసి సరదాగా క్రీడలు, విద్యార్థి దశలోని మధుర స్మృతులను నెమరు వేసుకొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విద్యార్థులు స్పోర్ట్స్ కోటా లోను ఉద్యోగాలు సాధించవచ్చు అని అన్నారు.

పేదలకు ఉచిత హెల్త్ క్యాంప్

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని లింగాపురం పంచాయతీ సర్పంచ్ రుద్ర మూర్తి నాయుడు పేద ప్రజలకు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి మానవత్వం చాటుకున్నారు బుధవారం లింగాపురం పంచాయతీ సచివాలయం నందు తిరుపతి రమాదేవి హాస్పటల్ డాక్టర్ రఘునాథన్ వారి సిబ్బందితో కలిసి హెల్త్ క్యాంప్ నిర్వహించారు పలు గ్రామాలు పేద ప్రజలు ఇక్కడికి చేరుకుని సుమారు 120 మంది వివిధ వ్యాధుల పట్ల పరీక్షలు నిర్వహింగా అందులో సర్జన్ న్యూరాలజీ జనరల్ సర్జరీ కోసం 15 మంది పేషెంట్లను వారికి పలు జబ్బులను గుర్తించి వారిని హాస్పటల్ సిబ్బంది ద్వారా తిరుపతికి తీసుకెళ్లారు ఆరోగ్యశ్రీ ద్వారా వాళ్లకు పలు సర్జరీలు చేసి వ్యాధుల నయం తర్వాత తిరిగి తమ ఆధ్వర్యంలోని వారి వారి ఇళ్లకు చేరుస్తామని తెలియజేశారు రెడ్డివారి విజయభాస్కర్ రెడ్డి సింగల్ డైరెక్టర్ శ్రీరాములు బటం దొడ్డి క్లస్టర్ ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి మండల జనరల్ సెక్రెటరీ చలపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకరప్ప పాల్గొన్నారు

పుత్తూరు బాలుడికి స్కేటింగ్‌తో ప్రపంచ రికార్డు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణానికి చెందిన అంధ బాలుడు మురారి హర్షవర్ధన్ (10) స్కేటింగ్‌లో ప్రపంచానికే స్ఫూర్తిదాయక విజయాన్ని అందించాడు. కంటిచూపు లేకపోయినా కర్ణాటక ఆంధ్ర బార్డర్ నంగిలి నుండి 230 కిలోమీటర్లు స్కేటింగ్ చేస్తూ ప్రపంచ రికార్డును నెలకొల్పి పుత్తూరుకు గౌరవం తీసుకువచ్చాడు.స్కేటింగ్ కోచ్ ప్రతాప్ సారథ్యంలో శిక్షణ పొందుతున్న ఈ చిన్నారి అసామాన్య ప్రతిభను గుర్తిస్తూ పుత్తూరులో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురారి హర్షవర్ధన్‌కు బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు శాలువాలు కప్పి, పూలదండలు వేసి, స్వీట్స్ తినిపిస్తూ ఆత్మీయంగా సత్కరించారు. ఈ ఘన కార్యక్రమంలో జాతీయ కాపు సంఘం జాతీయ ప్రచార కార్యదర్శి పి. గోపి రాయల్, పుత్తూరు బలిజ సంఘం సీనియర్ నాయకులు,సంఘంగౌరవాధ్యక్షులు కొట్టె రాజేంద్ర నాయుడు, రాష్ట్ర బలిజ సంఘం రైతు విభాగం ఉపాధ్యక్షుడు జి. కృష్ణయ్య,సభ్యులు సత్య, ఢిల్లీ బాబు పాల్గొని చిన్నారి ప్రతిభను అభినందించారు. అంధత్వాన్ని అధిగమించి ప్రపంచ స్థాయి రికార్డు నెలకొల్పిన మురారి హర్షవర్ధన్ భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నాయకులు ఆశీర్వదించారు.

నూతన ఎస్సైని సన్మానించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి.రాఘవేంద్రను బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పలమనేరు మార్కెట్ అభివృద్ధికి సహకరించండి

- సీఎం, మంత్రిని కలిసి విన్నవించిన ఏఎంసి చైర్మన్ రాజన్న

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సహకరించాలని స్థానిక శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సూచన మేరకు ఏఎంసి చైర్మన్ రాజన్న ముఖ్యమంత్రి చంద్రబాబును, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును మంగళవారం సాయంత్రం కలిసి విన్నవించారు. పలమనేరులో ప్రస్తుతం ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌గా అభివృద్ధి చేసేందుకు నిధులను మంజూరు చేసి సహక రించాలని విజయవాడలో వారిని కలిసి కోరారు. ఇక్కడి మార్కెట్‌లో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఉండడం కారణంగా స్థానిక రైతులు అధిక శాతం తమ వ్యవసాయ ఉత్పత్తులను కర్ణాటక మార్కెట్ కు తరలిస్తున్నారని వివరించారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ ఏర్పాటుతో చెన్నై -బెంగుళూరు నగరాలకు రైతులు తమ పంటలను ఎగుమతి చేసుకొనే వెసులుబాటు ఉంటుందని, దీంతో స్థానిక రైతులకు గిట్టుబాటు ధర పొందెందుకు అవకాశం ఉంటుందన్నారు. మరోవైపు కుప్పం - క్రిష్ణగిరి రహదారి విస్తరణ త్వరలో ఏర్పాటు కానుండడంతో పాటు రామకుప్పం మండలంలో రానున్న కార్గో విమాన సేవలతో ఇక్కడి వ్యవసాయ ఉత్పత్తులు విదేశాలకు తరలిం చుకోవడానికి వీలుంటుందని తెలియజేసారు. కాబట్టి పలమనేరు మార్కెట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

ఆదర్శ మండలాలతో మహిళాభివృద్ధి సాధ్యం

- పిడి డిఆర్డిఏ టి.ఎన్.శోభన్ బాబు

విశాలాంధ్ర నారాయణ వనం: మహిళా సంఘాలా సంస్థలు విజన్‌తో ఆలోచించి ఆదర్శ మండలంగా నారాయణవనం ను తయారు చేయాలని పి.పిడి డిఆర్డిఏ టి.ఎన్.శోభన్ బాబు ఏపి పిలుపునిచ్చారు. నారాయణవనం లోని మండలమహిళా సమాఖ్య నందు గురువారం విజన్ పై గ్రామసంఘం అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి పి డి మాట్లాడుతూ ప్రతి మహిళా సంఘం సంస్థల వరకు దూరదృష్టితో కృషి చేయాలని సూచించారు.ప్రతి మహిళ వారి మహిళా సంఘం రుణాల ద్వారా ఆస్తులు సమకూర్చుకోవడం తోపాటు, కుటుంబానికి ఒక వ్యాపారవేత్త కావాలనే కలని సాకారం చేసుకోవాలని తెలిపారు. వి ఓలు, మండల సమాఖ్యలు వ్యవస్థగా ఏర్పడి సమర్థ వంతంగా పని చేయాలని సూచించారు. సంఘంలోని ప్రతి మహిళకు అవగాహన పొందే విధంగా గ్రామ స్థాయిలో రెండు రోజులపాటు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసుకొని ఎఫ్ఈఓ ద్వారా రైతులు ఆదాయాలను పెంచుకునేందుకు విజన్ తో ఆలోచించాలని పేర్కొన్నారు. సమీకృత వ్యవసాయ విధానాల ద్వారా వివిధ రకాల జీవనోపాదులు చేపట్టి ఆదాయాలు పెంచుకోవాలన్నారు. డిపిఎం డి.వెంకటేష్, ఏపిఎం లు టి. ధనంజయ రెడ్డి, ఎం. చంద్రబాబు, స్త్రీ నిధి మేనేజర్ అదిల్ బాషా, సి సిలు రాజేశ్వరి, నాగేంద్ర రావు,అరుణ్ కుమార్,నిమ్మి, అకౌంటెంట్ మల్లిక, గ్రామసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

దోమల నివారణకు సత్వర చర్యలు

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలో దోమల నివారణకు సత్వర చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో వాసుదేవరావు తెలిపారు. బుధవారం ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి శ్రీవల్లి ఆధ్వర్యంలో దోమల నివారణకై నిర్వహించిన చర్యలను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవడం వల్ల, అక్కడక్కడ నీరు నిలవడంతో పాటు పిచ్చి మొక్కలు బాగా పెరిగిపోయాయని వీటి వలన దోమలు వృద్ధి చెంది డెంగ్యూ ,మలేరియా వంటి రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. అందుకోసమే మండల వ్యాప్తంగా దోమల నివారణకు మందులు స్ప్రే చేస్తున్నారు తెలిపారు. మందులు స్ప్రే చేయడం వల్ల దోమల సంతానోత్పత్తిని తగ్గించి, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా నిరోధించడంలో సహాయపడతాయని చెప్పారు. నిలిచి ఉన్న నీటిని తీసివేయడం,ఇంటి పరిసరాలను చెత్తాచెదారం లేకుండా చూసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్ట వచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ శశిరేఖ, పంచాయతీ సిబ్బంది, ఏ.ఎన్.ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

పాలకల గ్రామపంచాయతీలో చెత్త సేకరణ
ప్రతి ఇంటికి చెత్త బుట్టలు పంపిణీ చేసిన బత్తల సురేంద్ర నాయుడు

విశాలాంధ్ర - పూతలపట్టు: ఐరాల మండల పొలకల గ్రామ పంచాయతీ లోని పల్లెలందు ఇండ్లలోని చెత్త సేకరణ కొరకు చెత్త బుట్టలను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. పొలకల గ్రామపంచాయతీలో బుధవారం ఉప సర్పంచ్ బత్తల సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో ప్రతి పల్లెలోని ప్రతి ఇంటికి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ చెత్త సేకరించి మీకు అందించిన చెత్తబుట్టలో వేసి ఊరు బయట దూరంగా వేయవలెనని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నిర్మలాదేవి, వార్డు సభ్యులు ఆర్.దేవరాజులు, హేమాద్రి,లావణ్య ,టీడీపీ గ్రామ అధ్యక్షులు.మునీంద్రా,తో కలసి చెత్త బుట్టలనుఅందిచడం జరిగినది ఈకార్యక్రమానికి .టీడీపీ నాయకులు.క ృష్ణ మూర్తి, ప్రకాష్ ,వెంకట రత్నం, పాల్గొన్నారు.

సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి : ఎం. మహేష్ స్వేరో

విశాలాంధ్ర - పూతలపట్టు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ,చిన్న , మధ్య తరహా పరిశ్రమల శాఖ చైర్మన్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ రావు మంగళగిరిలోని (ఎం.ఎస్.ఎం.ఈ)ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం.మహేష్ స్వేరో కలిశారు. అనంతరం ఎం.మహేష్ స్వేరో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో పూతలపట్టు నియోజకవర్గంలో సూక్ష్మ,చిన్న , మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న వందలాది మంది ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు ఎం.ఎస్.ఎం.ఈ శాఖ ద్వారా ప్రత్యేక అవకాశాలు కల్పించాలన్నారు. తద్వారా వేలాదిమంది యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని చైర్మన్‌ని కోరినట్టు తెలిపారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ అతి త్వరలో సమయానుకూలంగా పూతలపట్టు నియోజకవర్గానికి విచ్చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

భూసమస్యల పరిష్కారానికే ప్రజాదరార్ - ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దక్కిలి : భూసమస్యల పరిష్కారం చేసేందుకు ప్రజాదరారే నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొ న్నారు. బుధవారం డక్కిలి మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో రికార్డుల తారుమారు చేయడంతో రీ సర్వే అంతా గందరగోళం కావడంతో ఫ్రీహోల్డ్ ఆలస్యం కావడంతోపాటు గ్రామాల్లో భూ తగాదాలు భారీగా పెరిగాయని విమర్శించారు. రికార్డులను తారుమారు చేయడం, ఒకరి భూమిని మరొకరి పేరుమీదకు మార్చి రైతులను ఇబ్బంది పెట్టడం అప్పటి ప్రభుత్వ హయాం లో సాధారణమైందని తెలిపారు. ఆ గందరగోళమే ఫ్రీహోల్డ్ జారీ ప్రక్రియ ఆలస్యానికి ప్రధాన కారణమని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజల మధ్యకే వెళ్లి వారి సమ స్యలను ప్రత్యక్షంగా విని వెంటనే పరిష్కారం చూపే విధంగా ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.చంద్రబాబు కేసులు మాఫీ చేసుకుంటారు అన్నది అబద్ధమన్నారు. రాజకీయాల్లో ఆయన కడిగిన ముత్యమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీలు సమర్పించారు. వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ అందిస్తున్న సేవలను అందరూ ఉపయోగించుకోండి
ఈఎస్ఐ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఎం. శ్యాంబాబు
టీటీడీ" అగరుబత్తి తయారీ కేంద్రంలో ఈఎస్ఐ వైద్య శిబిరం

విశాలాంధ్ర- తిరుపతి : ఈఎస్ఐ సంస్థ అందిస్తున్న వైద్య సేవలు, ఇతర ప్రయోజనాలను కార్మికులు ఉపయోగించు కోవాలని తిరుపతి ఈ. ఎస్. ఐ. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు పేర్కొన్నారు. స్థానిక తుమ్మలగుంట సమీపంలో టీటీడీ గోశాల ఆవరణలో వున్న' ఆగరుబత్తి'ల తయారీ కేంద్రంలో పనిచేసే మహిళలకు బుధవారం ఈ. ఎస్. ఐ. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్. శ్యాంబాబు మాట్లాడుతూ ఈ. ఎస్. ఐ. ఆసుపత్రి లో మహిళలకు, చిన్న పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలు, వాక్సిన్ లు వేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరం లో 130 మందికి పైగా లబ్ధిదారులకు వైద్య సేవలు అందించగా, ఆసుపత్రి డాక్టర్లు పి. పద్మహస్త, జి. స్వర్ణ, వి. గాయత్రీ, హెడ్ నర్స్ పి. సరస్వతి, నర్సింగ్ సిబ్బంది పి. హేమలత, పి. పద్మజా, పి. వినోదిని, ఎం. నరసింహులు, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక స్వామి సేవలో ఇరవై సూత్రాల కమిటీ చైర్మన్

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం, శ్రీ స్వామివారిని దర్శించుకున్న 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ , స్వామివారిని దర్శించుకున్నారు .వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి: సిపిఐ

విశాలాంధ్ర-సూళ్లూరు పేట : రాష్ట్రవ్యాప్తంగా రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ, దాని అనుబంధ రైతు సంఘం నాయ కత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ ఆర్డిఓ తాసిల్దార్ ల వద్ద నిర్వహిస్తున్న నిరసన ధర్నా కార్యక్రమంలో భాగంగా ఈ దినం సూళ్లూరుపేట నియోజకవర్గ సిపీఐ నాయ కత్వంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం కార్యాలయపు ఏఓ రవికుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా కన్వీనర్ సి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అటు అతివ ృష్టి అనావ ృష్టితో ఇటు చీడపీడలతో నలిగిపోయి తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో ఆర్థికంగా నష్టపోయి గత్యంతరం లేక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు కోకోల్లలని ఆత్మహత్యల నివారించుటకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సూళ్లూరుపేటలో కూడా నకిలీ విత్తనాల బెడద తయారైందని ఇటీవల సూళ్లూరుపేట పట్టణంలోని పూజిత ఆగ్రో ట్రేడర్స్ వారు అమ్మిన 25 82 రకం వరి విత్తనాలను వేసిన పంటకాలం పూర్తిగా 50,60 రోజులకే వెన్ను తీయడం జరిగిందని దీనితో దాదాపు తడ, సూళ్లూరుపేట, దొరవారి సత్రం మండలంలో సుమారు 2000 ఎకరాలు సాగు చేసి రైతుల నష్టపోయారని వెంటనే సంబంధిత శాఖ అధికారులు పరిశీలించి రైతాంగానికి వారి పంట గరిష్ఠ దిగుబడి ఎంతో లెక్కించే అంత నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా నకిలీ విత్తనాలతో రైతన్న మోసం చేసిన విత్తన కంపెనీ యాజమాన్యాన్ని రైతులను నమ్మించి మోసగించిన ఆగ్రో ట్రేడర్స్ వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు మోదుగుల పార్థసారథి, కె. శ్రీనివాసులు, ఓ. కుమార్, ఇ. నాగేంద్ర బాబు, నియోజకవర్గ సమితి సభ్యులు వి. వెంకటేష్, ఏ. ఆనంద్, వి. లక్ష్మి, సి హెచ్.బాలు,కాసిం,బి. శ్రీనివాసులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు రూపాయల భోజనంతో పేదలు సంతృప్తి
గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : పేద వారికి ఐదు రూపాయలకు అందించే భోజనం ఎంతో నాణ్యతగా ఉందని, ఇదే విషయాన్ని ప్రజలు చెబుతున్నారని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని పాతబస్టాండు ప్రాంతంలో ఉన్న అన్నా క్యాంటీన్ ను ఆయన అధికారులు,నాయకులతో కలిసి సందర్శించారు. గూడూరు పట్టణంలోని పాతబస్టాండు ప్రాంతంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సందర్శించారు. క్యూలో నిలబడి ప్రజలతో పాటు ఆయన భోజనం రుచి చూశారు. భోజనం ఎలా ఉందంటూ..ఎమ్మెల్యే పేదలను అడిగారు. ఎంతో రుచికరంగా ఉందని వారు సంత్రుప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ..సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న అన్నా క్యాంటీన్ లో భోజనం ఎంతో బాగుందని పేదలు చెబుతున్నారన్నారు. చంద్రబాబును దేవుడు అంటున్నారని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ఎత్తేసి పేదల కడుపుకొట్టిందని ఆరోపించారు. ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే భోజనం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు శీలం కిరణ్ కుమార్,పులిమి శ్రీనివాసులు,బిల్లు చెంచురామయ్య,భాస్కర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,రహీమ్,శ్రీనివాసులు, మట్టం శ్రావణి,లీలావతి తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన :ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

విశాలాంధ్ర - గూడూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి తీసుకొచ్చిన ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రవేటీకరణ చేస్తోందని,దీన్ని నిరసిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ విజయవంతమైందని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తెలిపారు. గూడూరు పట్టణంలోని సనత్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ప్రవేటు వైద్య కళాశాలలను ప్రవేటుపరం చేయొద్దంటూ వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తయ్యింది. ఈ నేపద్యంలో భాగంగా సంతకాల సేకరించిన ప్రతులను తిరుపతిలోని వైకాపా కార్యాలయానికి వాహనంలో తరలించారు. ఈ సందర్భంగా సనత్ నగర్ లో ఏర్పాటై ఉన్న పార్టీ కార్యాలయం వద్ద ఆ వాహనాన్ని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ నాయకులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ మాట్లాడుతూ వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి తీసుకొచ్చిన వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రవేటు పరం చేసేందుకు చొరవ చూపడంతో రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పార్టీ చేపట్టిందన్నారు. ప్రజల నుంచి మద్దతు లభించిందని, గూడూరు నియోజకవర్గం నుండి 70 వేల సంతకాలను సేకరించామని తెలిపారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించే దిశగా వైద్య కళాశాలలను ప్రవేటు పరం చేయొద్దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చేవూరి విజయమోహన్ రెడ్డి,నాశిన నాగులు,మల్లు విజయకుమార్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,బాలక్రిష్ణా రెడ్డి,సంపత్ కుమార్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, సుభాన్,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ:మాజీ ఎమ్మెల్యే డా. సునీల్ కుమార్

విశాలాంధ్ర - బంగారుపాలెం : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలు చేసిన భారీ సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతమైంది. ఈ సంతకాలు చేసిన పత్రాలను చిత్తూరు జిల్లా పార్టీ కార్యాలయానికి చేరవేసేందుకు ఉద్దేశించిన వాహనాన్ని, పూతలపట్టు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ,సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు, సామాన్య ప్రజలకు వైద్య విద్య మరియు సేవలు మరింత భారంగా మారకుండా ఉండేందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సంతకాల పత్రాలను జిల్లా పార్టీ కార్యాలయం ద్వారా రాష్ట్ర నాయకత్వానికి చేరవేసి, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ పోరాటాన్ని మరింత ఉధ ృతం చేస్తామని నాయకులు ప్రకటించారు.

ఉపాధ్యాయులకు క్రీడలు అవసరం

విశాలాంధ్ర-దక్కిలి : ఉపాధ్యాయులకు క్రీడలు అవసరమని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న విద్యావనరులు కేంద్రంలో ఉపాధ్యాయుల క్రీడలు ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆటలు వల్లా విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచుతాయన్నారు. ఇక సామాజిక నైపుణ్యాలను మెరుగుపరుస్తాయి, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయన్నారు. తరగతి గదిలో సానుకూల వాతావరణాన్ని స ృష్టించడానికి సహాయపడతాయన్నారు,ఆట-ఆధారిత అభ్యాసం ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులలో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించగలరన్నారు, ఆటల ద్వారా విద్యార్థులు విసుగు చెందకుండా చురుకుగా చదవులో పాల్గొంటాన్నారు. ఆటలు జ్ఞాపకశక్తి, తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యాలను మెరుగుపరుస్తాయన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయ నిర్మాణం కోసం స్థలం పరిశీలన

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడులో టిడిపి పార్టీ కార్యాలయ భవన నిర్మాణం కోసం నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. బుధవారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఆయన పాల సీతలీకరణ కేంద్రానికి సమీపంలో ఖాళీగా ఉన్న గంగస్థలాన్ని పరిశీలన చేయడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో టిడిపి పార్టీ కార్యాలయ భవనాన్ని నిర్మించాలని సూచన చేయడంతో స్థానిక టిడిపి నాయకులు దీనిపై ముందు అడుగు వేశారు. ఈ నేపథ్యంలోనే కూరపాటి శంకర్ రెడ్డి స్థలాన్ని పరిశీలించి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హేమలత,టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ మండలాధ్యక్షుడు పరమశివం, సురుటుపల్లి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు నెల్సన్ మండేల,స్థానిక టిడిపి నాయకులు మురళి(చికెన్ చిన్న),గోవిందస్వామి,రిటైర్డ్ టీచర్ రవి,సర్పంచ్ రూబెన్,శివయ్య, నారాయణ,ప ృద్వి తదితరులు పాల్గొన్నారు.

బోగస్ పట్టాల దందా పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరిలో అలాంటి భూములు కొనుగోలు చేసే వారికి భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు లి పాత అధికారుల ఫోర్జరీ సంతకాలు, నకిలీ స్టాంపులతో వెంకటగిరిలో భూ అక్రమాలు అంబేద్కర్ భవనం నిర్మాణ స్థల వివాదంపై జిల్లా కలెక్టర్ కు నివేదించి ప్రభుత్వపరంగా న్యాయం చేయాలని కోరుతా వెంకటగిరి వైసీపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి వెల్లడి వెంకటగిరిలో ప్రభుత్వ భూములు యదేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయని, ఇక్కడ పనిచేసిన పాత అధికారుల ఫోర్జరీ సంతకాలు, నకిలీ రబ్బర్ స్టాంపులు, వాటి ఆధారంగా పుట్టుకొస్తున్న డాక్యుమెంట్లు విక్రయాలు చేస్తూ అక్రమాలకు పాల్పడితే వైఎస్ఆర్సీపి ప్రభుత్వం ఏర్పాటయ్యాక సమగ్ర విచారణ చేయించి ప్రభుత్వ ఆస్తులను కాపాడి వాటిని అర్హులైన పేదలకు అందిస్తామని వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని క్రాస్ రోడ్డు సమీపంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం స్థల కేటాయింపు వివాదం నడుస్తున్న క్రమంలో ఆ ప్రాంతాన్ని బుధవారం ఆయన పరిశీలించి స్థానికులతో చర్చించారు. అంబేద్కర్ భవన నిర్మాణం కోసం కేటాయింపు ప్రభుత్వపరంగా జరగాల్సి ఉందని, ప్రస్తుతం తాము అధికారంలో లేని కారణంగా ఇక్కడ నెలకొన్న పరిస్థితులను జిల్లా కలెక్టర్కు నివేదించి సమస్య ను సామరస్యంగా పరిష్కరించేలా చూడాలని కోరుతామన్నారు. అంబేద్కర్ భవన నిర్మాణం కోసం తన వంతు సహకారం అందిస్తామని తెలియజేశారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలి

విజన్ బిల్డింగ్ పై శిక్షణ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పీడీ శోభన్ బాబు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలని డి.ఆర్.డి.ఏ పీడీ శోభన్ బాబు ఆకాంక్షించారు. బుధవారం పిచ్చాటూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో, స్థాయిలలో విజన్ బిల్డింగ్ ట్రైనింగ్ మరియు డెమోస్ట్రేషన్ పై బుధవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్ బాబు హాజరై శిక్షణార్థులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పీడీ శోభన్ బాబు మాట్లాడుతూ. "మహిళా సంఘాల అభివృద్ధి గ్రామీణ ఆర్థిక పురోగతికి పునాది వంటిదన్నారు. స్థాయిలో విజన్ బిల్డింగ్ ద్వారా సమూహాలు సాధించే దిశగా ముందుకు సాగాలి" అని ఆయన తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో వెంకటేష్ సార్, రాధమ్మ మేడం, చంద్రబాబు మాట్లాడుతూ సంఘాల నిర్వహణ, ఆర్థిక లావాదేవీల పారదర్శకత, ఫండ్ వినియోగం, భవిష్యత్ ప్రణాళికలు, క్లస్టర్ లెవల్ ఫంక్షని ంగ్‌పై తార్కికంగా వివరించారు. అనంతరం డీఆర్పీ లు ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్లు ఇవ్వడం ద్వారా పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల మహిళా సంఘాల ప్రతినిధులు, క్లస్టర్ సభ్యులు శిక్షణను విజయవంతం చేశారు.

హర్షవర్ధన్ కు ఆచార్య భరద్వాజ సేవా సంస్థచే ఘన సన్మానం

విశాలాంధ్ర - సూళ్లూరు పేట : తిరుపతికి చెందిన పదకొండేళ్ల నిరుపేద బాలుడు హర్షవర్ధన్ స్కేటింగ్‌లో అదుతే ప్రతిభ కనపరుస్తున్నాడని తెలిసి తిరుపతి వెళ్ళి ఆ బాలుని కుటుంబానికి 25 వేలు సాయంగా అందజేశారు. హర్షవర్ధన కర్ణాటక బార్డర్ నంగిలి నుండి జాతీయ రహదారిపై తిరుపతి శ్రీకాళ హస్తి మీదుగా పుత్తూరు వరకు 230 కిలో మీటర్లు ఏకబిగిన 20-30 గం.లో స్కేటింగ్ చేసి ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్, వజ్ర వరల్డ్ రికార్డ్ ప్రతినిధుల సమక్షంలో హర్షవర్ధన్ స్కేటింగ్ సాహసయాత్ర సాగింది. తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని శ్రీ శ్రీనివాస క్రీడా సముదాయంలో హర్షవర్ధన్ కు అభినందన సభ జరిగింది. వరల్డ్ రికార్డ్ సంస్థల ప్రతినిధులు ఆ బాలుని అభినందించి పతకాలు, సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మన ఆచార్య భరద్వాజ సేవాసంస్థ సభ్యులు పాల్గొన్నారు. హర్షవర్ధన్ ను, అతని తల్లిదండ్రు లను, కోచ్ ప్రతాప్ ను మన సంస్థ తరపున సన్మానించారు. హర్షవర్ధన్ మరిన్ని ప్రపంచ రికార్డులు సాధించి దివ్యాంగులకు దివిటీగా నిలవాలని ఆచార్య భరద్వాజ సేవాసంస్థ అభిలాషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలవల భాస్కర్ , ఆంధ్రజ్యోతి దినపత్రిక మాజీ సీనియర్ సీనియర్ రిపోర్టర్ భాస్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి గ్రామీణ ఎస్ఐగా వెంకటేష్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి గ్రామీణ ఎస్ఐగా వెంకటేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పిచ్చా టూరులో పని చేస్తూ బదిలీపై శ్రీకాళహస్తికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న నరసింహ రావును అలిపిరికి బదిలీ చేశారు. కాగా శ్రీకాళహస్తి గ్రామీణ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణే తన ధ్యేయమన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన అనుభవం ఉన్నందున గ్రామీణ ప్రాంతంపై తనకు అవగాహన ఉందన్నారు. తన పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికడత మన్నారు. కాగా ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ వెంకటేష్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

నలుగురు తహసీల్దార్లు బదిలీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లాలో నలుగురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టరు డాక్టర్ వెంకటేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాళహస్తి తహసీల్దారు జనార్ధన్ రాజును తిరుపతి రూరల్ కు... తిరుపతి రూరల్ లో ఉన్న రామాంజనేయులు కలెక్టరు కార్యాలయానికి... కలెక్టరు కార్యాలయంలో సూపరింటెండెంటుగా ఉన్న లక్ష్మీనారాయణను బుచ్చినాయుడుకండ్రిగకు... బుచ్చినాయుడుకండ్రిగ తహసీల్దారు శ్రీదేవిని సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయానికి డిప్యూటేషన్ పై పంపుతూ ఉత్తర్వులు ఇచ్చారు. శ్రీకాళహస్తికి, తిరుపతి రూరల్ కు తహసీల్దార్లను నియమించాల్సి ఉంది.

వినాయక స్వామి వారి సేవలో అనకాపల్లి ఎంపీ

విశాలాంధ్ర - పూతలపట్టు: కాణిపాకం వినాయక స్వామిని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం. రమేష్, కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు, వీస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ఈ.వో పెంచల కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, నాయకులు ఉన్నారు.

వాకాడులో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - వాకాడు: మండల కేంద్రంలోని మోడల్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రమేష్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు నేతృత్వంలో ఉంచిన కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ముప్పవరపు వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మమ్మల జ్ఞాపకార్థం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎంవీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కంటి వైద్య శిబిరాన్ని విడుగు ప్రవీణ్ కుమార్ జాలాది కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగ్గా వారు మాట్లాడుతూ ఏం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ గత 18 సంవత్సరాల నుండి తల్లిదండ్రుల మీద ఎంవి రావు ఫౌండేషన్ ఏర్పాటు చేసి పదివేల 600 కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు స్థానిక పాఠశాల సిబ్బందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి శుక్లాలు ఉన్నవారికి ఆపరేషన్ కంటి అద్దాలు అవసరమైన వారికి అతి తక్కువ రేట్లతో కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.

హ్యూమన్ రైట్స్ గురించి అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: హ్యూమన్ రైట్స్ డే సందర్భంగ్గా 12వ అదనపు జిల్లా జడ్జి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి జూనియర్ సివిల్‌జడ్జి కృష్ణప్రియ పట్టణంలోని సబ్ జైలును సందర్శించి, హ్యూమన్ రైట్స్ గురించి అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తి కోర్టు నుండి న్యాయవాదులు, కక్షిదారులు ర్యాలీగా ప్రజలందరూ 'చట్టం గురించి తెలుసుకోవాలి' అనే నినాదంతో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సబ్ జైల్, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

జిల్లా పార్టీ కార్యాలయానికి కోటి సంతకాల సేకరణ పత్రాల తరలింపు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలనేవ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల పత్రాలను శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం నాయకత్వంలో జిల్లాపార్టీ కార్యాలయానికి ఘనంగా తరలించారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఓడూరు గిరిధర్ రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి సంధ్యా రాణి, సుదర్శన్ రెడ్డి, రత్నం రెడ్డి, సిరాజ్ భాష, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి, వయ్యాల మనోహర్ రెడ్డి, ఉత్తరాజి శరవణ కుమార్, బుల్లెట్ జై శ్యామ్ రాయల్, గంగారి రమేష్, రేణిగుంట సర్పంచ్ నగేష్, ప్రభాకర్, మున్నారాయల్,పఠాన్ ఫరీద్, గోరా పాల్గొన్నారు.

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

సిపిఐ పుత్తూరు మండల కార్యదర్శి డి.మహేష్

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి రాజం తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం రైతులు పండించిన వరి మొక్కజొన్న పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పుత్తూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కేశవులు ,మహీధర్, తిరుపాలయ్య,సిపిఐ నాయకులు సర్దార్ శివ కృష్ణా రెడ్డి చంద్రబాబు నవీను అంబు తదితరులు పాల్గొన్నారు.

పోతుగుంట విజయ్ బాబు విజ్ఞప్తికి స్పందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

పుత్తూరులో వెహికల్ ఫిట్నెస్ సెంటర్ తిరిగి ఏర్పాటు

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరులో వెహికల్ ఫిట్నెస్ సెంటర్‌ను తిరిగి ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞప్తికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెంటనే స్పందించడంతో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల పుత్తూరు మోటార్ వాహన తనిఖీ అధికారి కార్యాల యంలో ఉన్న ఫిట్నెస్ సెంటర్ను బంగారుపాళెంనకు తరలించడం వల్ల వందలాది వాహన యజమానులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, ఈ నెల 9వ తేదీన ఫోన్ ద్వారా మంత్రి రాంప్రసాద్ రెడ్డికి విషయాన్ని తెలియజేయడంతో పాటు, తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారికి వినతిపత్రం అందజేసినట్లు విజయ్ బాబు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీ మేరకు పుత్తూరులోనే వెహికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రి తక్షణ ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. పుత్తూరు, మండల పరిధిలోని వాహనదారులకు ఈ నిర?యం ఎంతో మేలు చేయనుందన్నారు.

బోడబండ్లలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - బంగారుపాళెం : మండలంలోని బోడబండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల తెలిపారు. ముఖ్య అంశాలు దాత సహకారం: దాత మిద్దె నత్తం వెంకటేష్ సౌజన్యంతో పదవ తరగతి చదువుతున్న 29 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్‌ను అందించారు. నిర్వహణ: ఈ కార్యక్రమాన్ని యుటిఎఫ్ సభ్యులు మొగిలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుల సందేశం: ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నిర్మల మాట్లాడుతూ, విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్‌లోని ప్రశ్నాపత్రాలను పరిశీలించి, వాటిని బాగా అభ్యసించినట్లయితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. దాత మిద్దె నత్తం వెంకటేష్ సహకారాన్ని, యుటిఎఫ్ సభ్యులు మొగిలయ్య కృషిని ఆమె అభినందించారు. అనంతరం, విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటప్ప, ఉపాధ్యాయులు గుణశేఖర్, అబ్దుల్ బాషా, చంద్రశేఖర్ రెడ్డి, బాలాజీ, శాంతమ్మ, హైమావతి, సౌందర్యతో పాటు గ్రామస్తులు బాబు తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌ను అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా నాయుడు పేటకు చెందిన యువ ఆర్చర్ గణేష్ ఇటీవల నిర్వహించిన ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్‌లో టీమ్ విభాగంలో బంగారు పతకం సాధించి దేశ ప్రతిష్టను పెంచారు. ఈ సందర్భంగా గణేష్, జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా తరఫున ఇలాంటి ప్రతిభావంతులైన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో మెరవడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని గణేష్‌ను ప్రోత్సహించారు.

వినాయక స్వామి వారి సన్నిధిలో శాసనమండలి సభ్యులు

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం,శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ సురేంద్ర బాబు అలియాస్ మణి నాయుడు , ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

ఏడు గంగమ్మల అమ్మవారి సేవలో పలువురు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి:అంగరంగ వైభవంగా జరుగుతున్న ఏడు గంగమ్మల జాతర సందర్భంగా పట్టణ ప్రముఖులు జిల్లా దళిత సంఘ నేతలు అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందరర్భంగా బాబు అగ్రహారం అమ్మవారి సేవలో పాల్గొన్న జిల్లా దళిత సంఘ నాయకులు తొట్టంబేటి రాజా, ఆయనతోపాటు జిల్లా కమిటీ సభ్యులు, విచ్చేసి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భుంగా అమ్మవారి దర్శనానికి విచ్చేసిన వారికి గంగమ్మ కమిటీ సభ్యులు అమ్మవారి హారతులు అనంతరం సత్కరించి అమ్మవారి పసుపు కుంకుమ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువత నాయ కులు పవన్ కుమార్, నవీన్, చంద్రశేఖర్, గదం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీకి రెండు కార్లు విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుపతికి చెందిన లోటస్ ఎలక్ట్రిక్ ఆటో వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పేరుతో అర్జున్ కొల్లికొండ అనే భక్తుడు బుధవారం టీటీడీకి రూ.10 లక్షల విలువైన సిట్రాయెన్ (ఈసీ3) ఎలక్ట్రిక్ కారును విరాళంగా అందించింది. అదేవిధంగా చెన్నైకు చెందిన శరవనన్ కరు ణాకరన్ అనే భక్తుడు రూ.9 లక్షలు విలువైన సిట్రాయెన్ (బసాల్ట్ ఎక్స్ ప్లస్ యంటీ) కారును విరాళంగా అందించారు.ఈ మేరకు దాతలు శ్రీవారి ఆలయం ముందు కార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పేష్కార్ రామకృష్ణకు తాళాలు అందించారు.

డ్రగ్స్‌తో యువత భవిష్యత్తుపై యుద్ధం

- అపోలో అవగాహన సదస్సులో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర - చిత్తూరు : యువతను నిశ్శబ్దంగా కబళిస్తున్న మాదకద్రవ్యాల ముప్పుపై అవగాహన కల్పించే ప్రయత్నాల్లో భాగంగా అపోలో నాలెడ్జ్ సిటీలో బుధవారం నిర్వహించిన “సబ్‌స్టెన్స్ అబ్యూస్ ది సైలెంట్ క్రైసిస్” సదస్సుకు విద్యార్థులు, అధ్యాపకులు భారీగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నాయుడు, భారతీయ యువతను బలహీనపర్చే దుకు డ్రగ్స్ మాఫియాలు కొత్త తరహా యుద్ధానికి తెరలేపాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇండియా ప్రపంచ ఐటీ రంగంలో అగ్రగామిగా ఎదుగుతుండటంపై అసూయతో కొన్ని శత్రుదేశాలు డ్రగ్స్‌ను ఆయుధంగా మార్చుకుని యువతపై యుద్ధం మొదలుపెట్టాయని వ్యాఖ్యానించారు. సరిహద్దుల్లోనే ఆగాల్సిన డ్రగ్స్ ఈరోజు చిన్న పట్టణాల్లోని స్కూళ్ల వరకూ చొరబడటం ఆందోళన కలిగించే విషయం అని చెప్పారు. విదేశాల్లో భారతీయులు ఉద్యోగులు, సీఈవోలు, పారిశ్రామికవేత్తలుగా ప్రాధాన్యత పొందుతున్న నేపథ్యంలో, మన మేధస్సును బలహీనపరచడానికే డ్రగ్స్ మాఫియాలు కుట్రలు పన్నుతున్నాయని తెలిపారు.డ్రగ్స్ ఒక్కరి చెడు అలవాటు కాదని, ఇది దేశ భవిష్యత్తును లక్ష్యంగా చేసుకున్న “డ్రగ్స్ యుద్ధం” అని, ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా డ్రగ్స్ సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల్లో డ్రగ్స్ వ్యసన ప్రమాదాల గురించి అవగాహన పెంచేందుకు త్వరలోనే ఒక సినిమా తీస్తానని ప్రకటించారు. అలాగే, విద్యార్థులు తల్లిదండ్రుల అంచనాలకు అనుగుణంగా మంచి ప్రవర్తనతో, నైతికతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు మాట్లాడుతూ, అపోలో నాలెడ్జ్ సిటీ ఇప్పటికే ర్యాగింగ్ ఫ్రీ, పొల్యూషన్ ఫ్రీ క్యాంపస్‌గా నిలిచిందని, ఎమ్మెల్యే సూచించిన మేరకు దీనిని పూర్తిగా డ్రగ్ ఫ్రీ క్యాంపస్‌గా మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

ప్రతి ఒక్కరూ మానవ హక్కులను కాపాడాలి

- ఉప కులపతి టాటా నరసింగారావు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ : తిరుపతి జిల్లా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలోని మానవ హక్కులు మరియు సామాజిక అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో 77వ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆచార్య కే సుధారాణి హెచ్ఓడి అండ్ ప్రిన్సిపాల్ ఎస్వీయు కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మానవ హక్కుల గురించి పాఠశాల స్థాయి నుంచి అవగాహన కల్పించి మానవ హక్కుల విద్య యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకుంటే హక్కుల ఉల్లంఘన జరగకుండా ఉంటుందని తెలిపారు. అనంతరం ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య టాటా నరసింగా రావు మాట్లాడుతూ మానవ హక్కులను గురించి తెలుసుకుని లింగ వివక్షత లేకుండా సమ సమాజ స్థాపన కోసం కృషి చేయాలని భారత రాజ్యాంగం మరియు ఐక్యరాజ్యసమితి మానవులంతా పుట్టుకతో సమానమే అని ప్రతి ఒక్కరికి హక్కులనేటివే ప్రకృతి సిద్ధంగా వచ్చినవని వాటిని ఉల్లంఘించే హక్కు ఎవరికీ లేదని ఈ సంవత్సరం ఐక్య సమితి మానవ హక్కులు మన నిత్య జీవనంలో ముఖ్యమైనవి అనే అంశంతో అవగాహన కల్పిస్తున్నదని ప్రతి ఒక్కరూ మానవ హక్కుల సంరక్షణ కోసం పాటుపడాలని తెలిపినారు అనంతరం రెక్టార్ ఆచార్య సి హెచ్ అప్పారావు మాట్లాడుతూ ప్రాథమిక హక్కులను మానవ హక్కులను కాపాడుకోవాలని తెలియజేశారు అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ మానవ హక్కులు మనిషి మనుగడకు తోడ్పడతాయని ఇతరుల హక్కులకు భంగం కలిగించకుండా మన హక్కులను మనం కాపాడుకోవడమే నిజమైన మానవ హక్కులను తోటి మనిషికి మనిషిగా గుర్తించి స్నేహభావంతో ఉండాలన్నారు. అనంతరం వ్యాసరచన వక్తృత్వ మరియు డ్రాయింగ్ పోటీలలో గెలుపు పొందిన వారికి మెమెంటో సర్టిఫికెట్ ప్రధానం చేయడమైనది ఈ కార్యక్రమంలో విభాగ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ ఎం రవిబాబు డాక్టర్ ఎం శ్రీధర్ డాక్టర్ జి రంజిత్ కుమార్ పాపులేషన్ స్టడీస్ అతిథి అధ్యాపకులు డాక్టర్ కోదండరామిరెడ్డి , లాయర్ రాజ్ కుమార్ వివిధ పాఠశాలలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో ‘పేక్స్ ఇండియా’ నీటి నాణ్యత టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేడు : శ్రీసిటీలోని పేక్స్ ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ ఆవరణలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎన్ఏబిఎల్ నీటి/మురుగునీటి నాణ్యత టెస్టింగ్ ల్యాబ్‌ను బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ల్యాబ్ ప్రారంభోత్సవం సందర్భంగా డా. సన్నారెడ్డి మాట్లాడుతూ శ్రీసిటీని ‘క్లీన్, గ్రీన్’ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ఇది మరో మైలురాయిగా అభివర్ణించారు.దీని ద్వారా పరిశ్రమలకు వేగవంతమైన, ఖచ్చితమైన,విశ్వసనీయ నీటి పరీక్షా సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. 2015లో పేక్స్ ఇండియా తమ ప్లాంట్ ఏర్పాటుకు వివిధ ప్రాంతాలు పరిశీలిస్తున్న తరుణంలో, గ్రీన్ ఎనర్జీలో ప్రపంచవ్యాప్త ప్రాధాన్యత కలిగిన ఆ సంస్థను శ్రీసిటీకి తెచ్చేందుకు తాము కృషి చేసినట్లు తెలిపారు. ల్యాబ్ ఏర్పాటు ద్వారా పేక్స్ ఇండియా సంస్థ శ్రీసిటీ సుస్థిర పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.పేక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సుదీప్ సంగమేశ్వరన్ మాట్లాడుతూ ఈ కొత్త ల్యాబ్ ‘మేక్ ఇన్ ఇండియా’ ఆలోచనకు అనుగుణంగా అత్యాధునిక టెస్టింగ్ సేవలను అందిస్తుందన్నారు. శ్రీసిటీ పరిశ్రమలు మరియు పరిసర ఇతర సంస్థలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.సంస్థ వైస్ ప్రెసిడెంట్ (మాన్యుఫ్యాక్చరింగ్ అప్లికేషన్) గణేష్ చిదంబరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు ల్యాబ్ గురించి వివరించారు.యూరోపియన్ ప్రమాణాలతో అభివృద్ధి చేసిన ఈ సదుపాయంలో 30కి పైగా అంశాలలో నీరు,మురుగునీరుకు సంబంధించిన సర్టిఫైడ్ టెస్టింగ్ అందుబాటులో ఉందని తెలిపారు. ముఖ్యంగా ప్రత్యేక బయోమెథేన్ పొటెన్షియల్ టెస్టింగ్ ద్వారా పరిశ్రమలు బయోగ్యాస్ రికవరీ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని చెప్పారు.కాగా, నెదర్లాండ్స్‌కు చెందిన పేక్స్ ఇండియా కంపెనీ 2016లో 30 కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో ఉత్పత్తి యూనిట్‌ను స్థాపించింది.పల్ప్ అండ్ పేపర్, ఫుడ్ అండ్ బెవరేజెస్, పెట్రోకెమికల్ రంగాలకు అధునాతన రియాక్టర్ భాగాలను ఇది తయారు చేస్తుంది.ప్రస్తుతం దీనిని అనుబంధంగా ల్యాబ్ ఏర్పాటు ద్వారా టెస్టింగ్ సేవలు అందించనుంది.

వ్యవసాయ రుణాలన్నింటినీ కేంద్ర ప్రభుత్వం మాఫీచేయాలి

- భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య డిమాండ్

విశాలాంధ్ర - వెంకటగిరి : కేంద్ర ప్రభుత్వం ఒక పర్యాయము వ్యవసాయ రుణాలన్నింటిని మాఫీ చేసి రైతులను కౌలు రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఐ రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపులో భాగంగా బుధవారం వెంకటగిరి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటగిరి నియోజకవర్గ బాధ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెంథా తుఫాన్ వలన 5500 కోట్ల రూపాయలకు పైగా నష్టం జరిగితే ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు 1000కోట్ల మేర రైతులకు నష్టం జరిగిందని చెప్పడం బాధాకరం అన్నారు ఎన్యుమరేషన్ పూర్తి చేసి నెలరోజులైనా రైతాంగానికి నష్టపరిహారం అందించడంలో పూర్తిగా వైఫల్యంచెందిందని అన్నారు కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి స్వచ్ఛంద పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టడంతో భీమా ప్రీమియం భారంగా ఉండడ వల్ల ఎక్కువ మంది రైతులు బీమా పథకంలో చేరలేకపో యార న్నారు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటల దెబ్బతిని నష్టపోయిన రైతులకు భీమా పరిహారం దక్కే అవకాశం లేకుండా పోయిం దన్నారు మార్కెట్లో ధరలు పడిపోయి నష్టపో తున్న అరటి నిమ్మ బత్తాయి రైతులను ప్రభుత్వం ఆదుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నదని వ్యవసాయ అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కౌలు రైతు కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిం చాలని డిమాండ్ చేశారు.రైతు వ్యతిరేక విద్యుత్ బిల్లు సీడ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని రొయ్యలు చేపలకు కూడా మద్దతు ధరలను ప్రకటించి ఆక్వా రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టి సీడ్ కు ఫీడ్ కు విద్యుత్ సబ్సిడీ అందించాలని విజ్ఞప్తి చేశారు భూమిలేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు వ్యవసాయ ఉద్యాన తదితర అన్ని రకాల పథకాలు అమలు చేయా లని డిమాండ్ చేశారు వెంకటగిరి నియోజ కవర్గ కార్యదర్శి పల్లెపాటి బాలకృష్ణయ్య మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు ఆత్మహత్య చేసుకోవడం కొనసాగుతుందన్నారు ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కనీసం రైతులకు గోనె సంచులను కూడా అందించడంలో విఫలమవుతుందని తేమ శాతం పేరుతోనూ ధాన్యం రంగు మారిందని తాలు తప్పలు ఉన్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక గొర్రెలు పెడుతున్నారని ఆయన వాపోయారు వ్యాపారస్తులు సిండికేట్ గా మారి రైతుల ఆదాయానికి గండి కొడుతున్నారని ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మధ్య దళారుల ఆగడాలను అరికట్టి రైతులకు అన్ని రకాల పంటలకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ వెంకటగిరి రూరల్ కార్యదర్శి వివిఎస్ నరసింహులు ముని కృష్ణారెడ్డి మునీంద్ర, సాయి, కృష్ణ ,డిల్లీ, రైతులు గురవయ్య ఎన్ శ్రీనివాసులు తిరు పాలురవిగౌరీవరలక్ష్మితదితరులు పాల్గొన్నారు.